జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 16 సంచిక 30 విశాఖపట్నం | శుక్రవారం 22 సెప్టెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

## చంద్రబాబు అరెస్టుపై..

# అసెంబ్లీలో రచ్చ..రచ్చ..

### ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలపై అసెంబ్లీ సెషన్ పూర్తయ్యే వరకూ సస్పెన్షన్.. సభ నేటికి వాయిదా




అమరావతి : ఏపీ అసెంబ్లీలో ఎప్పటి మాదిరిగానే టీడీపీ సభ్యుల సస్పెన్షన్‌కు స్పీకర్ తమ్మినేని సీతారాం తెరదీశారు. అయితే ఈసారి తొలిరోజే ఏకంగా 15 మంది టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. అయితే ముగ్గురు ఎమ్మెల్యేలను మాత్రం అసెంబ్లీ సెషన్ ముగిసే వరకూ సస్పెండ్ చేశారు. ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, శ్రీధర్ రెడ్డిలను ఈ సెషన్ ఆఖరి వరకూ సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. సభ స్థానాన్ని అగౌరవ పరిచారని అందుకే సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ కారణంగా పేర్కొన్నారు. శాసనసభలో ప్రతిపక్ష నేతలపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం సభ ప్రారంభం కాగానే సభా స్థానాన్ని తెలుగుదేశం పార్టీ సభ్యులు చుట్టుముట్టారని, ఈ స్థానాన్ని అగౌరవపరిచేలా కాగితాలు చించి వేశారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరిచేలా మీసాలు మెలివేయడం, తొడలు చరచడం లాంటి వికృత చేష్టలు చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇలాంటి చర్యలకు పాల్పడడంపై ఆయనకు.. సభకు హెచ్చరిక చేస్తున్నామన్నారు. బాలకృష్ణకు ఇది మొదటితప్పుగా భావించి ఆయనకు మొదటి హెచ్చరిక జారీ చేస్తున్నామని, ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని అన్నారు. ఏపీ అసెంబ్లీ నేటికి వాయిదా.. వాడీవేడిగా నడిచిన ఏపీ అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది. ప్రారంభం నుంచి సభ చంద్రబాబు అరెస్ట్‌పై దద్దరిల్లింది. పోడియం వద్దకు వెళ్లి టీడీపీ నేతలు గొడవ చేశారు. సవాళ్లు, ప్రతి సవాళ్లతో హోరెత్తింది. ఏపీ అసెంబ్లీలో ఎప్పటి మాదిరిగానే టీడీపీ సభ్యుల సస్పెన్షన్‌కు స్పీకర్ తమ్మినేని సీతారాం తెరదీశారు. అయితే ఈసారి తొలిరోజే ఏకంగా 15 మంది టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. అయితే ముగ్గురిని మాత్రం అసెంబ్లీ సెషన్ ముగిసే వరకూ సస్పెండ్ చేశారు.

## రాజ్యసభ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు




ఢిల్లీ: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం' బిల్లు గురువారం ఉదయం రాజ్యసభ ముందుకు చేరింది. సభ ప్రారంభం కాగానే కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మహిళా బిల్లును సభలో ప్రవేశపెట్టారు. దీనిపై సభలో చర్చ చేపట్టారు. చర్చ అనంతరం బిల్లుపై ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే, ఈ బిల్లుకు విపక్ష సభ్యులు మద్దతు తెలుపుతుండటంతో ఎగువ సభలో బిల్లు ఆమోదం పొందడం లాంఛనంగా కనిపిస్తోంది. ఉభయ సభల ఆమోదం అనంతరం రాష్ట్రపతి ముద్రతో బిల్లు చట్టరూపం దాల్చనుంది. అయితే, నియోజకవర్గా ల పునర్విభజన పూర్తైన తర్వాతే ఈ బిల్లు అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. మరోవైపు ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈనెల 19వ తేదీన మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనిపై 20వ తేదీన అంటే బుధవారం చర్చ జరిగింది. అదే రోజు ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 456 మంది ఎంపీల్లో 454 మంది అనుకూలంగా, ఇద్దరు ఎంపీలు వ్యతిరేకంగా ఓటు వేశారు. బీఆర్ఎస్ సహా అన్ని పార్టీలు రిజర్వేషన్ల బిల్లుకు అనుకూలంగా ఓటేశాయి.

## గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా బైడెన్‌ను ఆహ్వానించిన భారత్




ఢిల్లీ: వచ్చే ఏడాది జనవరి 26న జరగబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు ఆహ్వానం అందింది. ఇటీవలే ఢిల్లీలో జరిగిన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా నిర్వహించిన ద్వైపాక్షిక చర్చల సమయంలో బైడెన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, భారత్ ప్రతి ఏడాది గణతంత్ర వేడుకలకు ప్రపంచ దేశాల నేతలను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా భారత్ ఆహ్వానాన్ని అంగీకరించి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇప్పుడు బైడెన్ కూడా మోదీ ఆహ్వానాన్ని అంగీకరిస్తే.. గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అమెరికా రెండో అధ్యక్షుడిగా బైడెన్ నిలుస్తారు.

## కెనడా పౌరులకు వీసా జారీని నిలిపివేసిన భారత ప్రభుత్వం



న్యూఢిల్లీ : భారత్–కెనడాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తాజాగా గురువారం కెనడా పౌరులకు వీసా జారీని భారత ప్రభుత్వం నిలిపివేసింది. వీసాలు జారీ చేసే కెనడాలోని భారతీయ హై కమిషన్ ఈ మేరకు తమ అధికారిక వెబ్‌సైట్‌లో ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఇండియన్ మిషన్ నోటీసు'ను ఉటంకిస్తూ BLS ఇండియా వీసా దరఖాస్తు కేంద్రం ఈ ప్రకటన జారీ చేసింది. BLS కెనడాలో భారతీయ వీసా సేవలను అందిస్తుంది. భారత్‌లో ఉంటున్న కెనడా పౌరులు జాగ్రత్తగా ఉండాలని ట్రూడో ప్రభుత్వం సలహా జారీ చేసిన కొన్ని గంటల్లోనే భారత ప్రభుత్వం కూడా సూచనలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 'కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ అండతో జరుగుతున్న విద్వేషపూరిత నేరాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు తమ ప్రయాణాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇండియా వ్యతిరేక ఎజెండాను వ్యతిరేకిస్తున్న భారత ప్రజలను, మన దౌత్యవేత్తలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల కాలంలో బెదిరింపులు వస్తున్నాయి. అందువల్ల అలాంటి హింసాత్మక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లద్దని కోరుతున్నాం' అని కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది.

## చంద్రబాబును సీఐడీ కస్టడీకి ఇవ్వడంపై తీర్పు వాయిదా..



అమరావతి: సీఐడీ కస్టడీ పిటిషన్‌పై మళ్లీ అదే ఉత్కంఠ నెలకొంది. గురువారం సాయంత్రం వస్తుందనుకున్న తీర్పు విషయంలో న్యాయమూర్తి ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. తీర్పును శుక్రవారానికి వాయిదా వేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో విచారణకై 5 రోజుల కస్టడీ కోరుతూ సీఐడీ వేసిన పిటిషన్ వేయగా.. ఇరు పక్షాల వాదనలు ధర్మాసనం.. తొలుత సాయంత్రం తీర్పు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, సాయంత్రం తీర్పును రేపటికి వాయిదా వేస్తున్నట్లు జడ్జి ప్రకటించారు. ఇదిలాఉంటే.. కోర్టు తీర్పు వెలువరించనుందనే ప్రచారం నేపథ్యంలో కుంచనపల్లి ఏసీబీ కోర్టు దగ్గర హైటెన్షన్ వాతావరణం నెలకొంది. విజయవాడ ఏసీబీ కోర్టు ఏం తీర్పు ఇస్తుంది? అని ఉత్కంఠ అందరిలో నెలకొనగా.. తీర్పును రేపటికి వాయిదా వేస్తూ న్యాయస్థానం నిర్ణయించడంతో.. అంతా సైలెంట్ అయ్యారు. కాగా, స్కిల్ స్కాంలో చంద్రబాబును 5 రోజుల కస్టడీకి కోరుతూ సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో బుధవారం వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. కస్టడీకి ఇవ్వాలని ఇటు ఏఏజీ.. అటు న్యాయవాది లూథ్రా.. న్యాయమూర్తి ఎదుట సుదీర్ఘంగా బలమైన వాదనలు వినిపించారు. దీనిపై ఎలాంటి తీర్పు రాబోతుందనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. స్కిల్ డెవలప్‌మెంట్ పరుతో అప్పట్లో రూ. 371 కోట్ల మేర స్కామ్ జరిగిందని సీఐడీ అంటోంది. చంద్రబాబును కస్టడీకి కోరుతూ ఏఏజీ పొన్నవోలు కూడా వాదనలు వినిపించారు. అన్ని ఆధారాలతోనే అరెస్ట్ జరిగిందని.. కేసుతో ప్రమేయం ఉన్న ప్రతీ ఒక్కరిని మరింత లోతుగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. కేసులో రికవరీ కంటే కుట్ర కోణాన్ని వెలికితీయడమే అసలు ఉద్దేశమన్నారు. చంద్రబాబును కస్టడీకి ఇస్తే మరిన్ని వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉందని ఏఏజీ వాదించారు.

## ప్రజాసమస్యలు ప్రస్తావించని వారికి శాసనసభలో ..

# చోటు అవసరమా..?

- ప్రభుత్వ ఉద్యోగులు సస్పెండ్ ఐతే జీతాలు కట్ అన్న రూల్ శాసన సభ్యులకు వర్తించదా?
- ప్రజాధనంతో నడిచే శాసనసభలో మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం వంటి వికృత చర్యలేంటి?
- శాసనసభ్యుల సస్పెన్షన్ తూ..తూ.. మంత్రమేనా..?
- ఆంధ్రప్రదేశ్ శాసనసభలో టీడీపీ, వై సి పి సభ్యుల వ్యవహార శైలి గురించి ఘాటు వ్యాఖ్యలు చేసిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): శాసనసభ అంటే ప్రజల సమస్యలు తీర్చే దేవాలయంలా ఉండాలి కానీ మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం వంటి వికృత చర్యలకు నిలయంగా మారిందని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సస్పెండ్ ఐతే జీతాలలో కోత విధించే రూల్ శాసన సభ్యులకు వర్తించదా అని ప్రశ్నించారు. ప్రజల ధనంతో నడిచే శాసనసభలో మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం వంటి వికృత చర్యలేంటని, ప్రజా సమస్యలు ప్రస్తావించని వారికి శాసనసభలో చోటు అవసరమా అని పేర్కొన్నారు. శాసనసభ్యుల సస్పెన్షన్ అన్నది తూ తూ మంత్రంగా తయారయ్యిందని, ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా వ్యక్తిగత ఆరోపణలు చేసే వారిని శాసనసభ నుండి శాశ్వతంగా బహిష్కరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో త్వరలో వస్తున్న రాజకీయ పార్టీ సభ్యులు శాసనసభ హుందాను పెంచే విధంగా ఉంటారన్నారు. ప్రజల సమస్యలు తప్ప చట్ట సభలలో మరొక ప్రస్తావన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇన్ని సంవత్సరాలనుండి అన్ని పార్టీలు ఇదే పని చేస్తున్నాయని నిన్న శాసనసభలో జరిగిన ఇరు పార్టీల సభ్యుల మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం ఇందుకు తార్కాణం అన్నారు. అలా చేయడం వల్ల సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ఇరు పార్టీల నాయకులను ప్రశ్నించారు. కనీసం శాసనసభ జరిగే రోజుల్లో అయినా బాధ్యతతో ప్రజా సమస్యల గురించి, వాటి పరిష్కారాల గురించి మాత్రమే సభలో చర్చించాలని శాసనసభ సభ్యులందరికి హితవు పలికారు. భవిష్యత్తు మొత్తం బహుజనులదేనని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా వస్తున్న నూతన రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.



# నెల్లూరులో మొబైల్ హంట్ సక్సెస్

నెల్లూరు, సెప్టెంబర్ 21, :నెల్లూరు పోలీసులు మొబైల్ హంట్ లో సక్సెస్ అయ్యారు. ఏకంగా 1246 సెల్ ఫోన్లను వెదికి పట్టుకున్నారు. వాటి విలువ దాదాపు 3కోట్ల 10 లక్షల రూపాయలు కావడం విశేషం. నాలుగు విడతల్లో భారీగా సెల్ ఫోన్లను పట్టుకుని బాధితులకు వాటిని అందజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకుంటే గతంలో వాటిపై ఆశలు వదిలేసుకోవాల్సిందే. దొంగతనం చేసినవారు ఎంచక్కా సిమ్ మార్చేసి, ఐఎంఈఐ నెంబర్ మార్చేసి వాటిని వాడుకునేవారు. పోలీసులకు కూడా వాటిని వెదికి పట్టుకోవడం అంత సులభమయ్యేది కాదు. కానీ మారుతున్న టెక్నాలజీతో ఇప్పుడు పోయిన సెల్ ఫోన్లు వెదికి పట్టుకోవడం సులభం అయింది. అందుకే పోలీసులు ఇలాంటి కేసుల్ని ఇట్టే పరిష్కరిస్తున్నారు. వేల సంఖ్యలో సెల్ ఫోన్లు రికవరీ చేస్తున్నారు. నెల్లూరు పోలీసులు మొబైల్ హంట్ పేరుతో పోయిన సెల్ ఫోన్లను వెదికి పట్టుకుని బాధితులకు అప్పగించేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. మొత్తం నాలుగు విడతల్లో సుమారు 3.10 కోట్ల విలువైన 1246 సెల్ ఫోన్ లను భాధతులకు అందజేశారు. నాలుగో విడతలో 602 ఫోన్లను వెదికి పట్టుకున్నారు. వీటి విలువ దాదాపు కోటిన్నర రూపాయలు. విలువైన సెల్ ఫోన్లను పోగొట్టుకుని దిగాలుపడ్డ బాధితులు, తిరిగి వాటిని చూడగానే ఆశ్చర్యపోయారు, నెల్లూరు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సెల్ ఫోన్ పోతే బాధితులు వెంటనే కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన అఇఎఖీ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. లేకపోతే మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు ముందుగా మొబైల్ 9154305600 కు వాట్సర్ ద్వారా మెసేజ్ పంపాలి. ఇలా చేస్తే ఎఫ్ఐఆర్ లేకపోయినా ఆ ఫోన్ వెదికి పట్టుకుంటారు పోలీసులు. గతంలో చైన్ స్నాచింగ్ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు చైన్ స్నాచింగ్ తో పాటు, మొబైల్ తెఫ్ట్ కేసులు కూడా బాగా ఎక్కువయ్యాయి. ప్రయాణ సమయంలో ముఖ్యంగా మొబైల్ ఫోన్లను తస్కరిస్తూ ఈజీమనీకి అలవాటు పడ్డారు కొందరు. సెల్ ఫోన్లను తక్కువరేటుకి ఈజీగా సెకండ్ హ్యాండ్ మార్కెట్ లో అమ్మేయొచ్చు. అందుకే ఇలా మొబైల్ ఫోన్లను కొట్టేస్తున్నారు. మొబైల్ పోగొట్టుకున్నవారు మాత్రం ఏం చేయాలో తెలియక దిగాలుపడుతున్నారు. ఫోన్ పోగొట్టుకుంటే మరొకటి కొనుక్కోవచ్చు కానీ, అందులో విలువైన సమాచారం మిస్ అయితే మళ్లీ రికవరీ చేసుకోవడం కష్టం. అది దుర్మార్గుల చేతిలో పడితే, పర్సనల్ వ్యవహారాలన్నీ బట్టబయలయ్యే ప్రమాదం ఉంది. అందుకే ఫోన్ తో పాటు, వ్యక్తిగత వివరాలు పోగొట్టుకున్నవారు ఇబ్బంది పడుతుంటారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందించిన పోలీసులు.. సెకండ్ హ్యాండ్ ఫోన్లపై కీలక సూచనలు చేశారు. చౌకగా వస్తున్నాయని సెకండ్ హ్యాండ్ ఫోన్లను ఎవరూ కొనద్దని సూచించారు. అలా కొంటే తిరిగి వాటి విషయంలో ఎదురయ్యే సమస్యలకు వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు. తాజాగా నెల్లూరు జిల్లా పోలీసులు ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు అందించారు. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 602 సెల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. మొబైల్ ఫోన్ల రికవరీలో శ్రమించిన సైబర్ క్రైమ్ అనాలిసిస్ బృ?ందాన్ని ఎస్పీ అభినందించారు.

# మాజీ ఐఏఎస్ అధికారి తెరవెనుక మంత్రాంగం

గుంటూరు, సెప్టెంబర్ 21, : అధికారయంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన ఆ మాజీ అధికారి ఇప్పుడు తెరవెనుక మంత్రాంగం చేస్తున్నారు. మొదటిసారి ఎదురైన చేదు అనుభవంతో ఈసారి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఈమాత్రం అవకాశం ఇవ్వాలేకానీ అల్లుకుపోనూ అంటూ స్పీడ్ పెంచేశారా ఎక్స్ ఐఏఎస్. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు టీడీపీ ఇంచార్జిగా రిటైర్డ్ ఐఏఎస్ రామాంజనేయులను నియమించారు పార్టీ అధినేత చంద్రబాబు. చాలా కాలంగా ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గానికి ఓసీ నేతను టీడీపీ ఇంచార్జిగా కొనసాగించింది. సామాజికవర్గ కోణంలో సరైన అభ్యర్థికోసం అన్వేషించి చివరికి రామాంజనేయులుని ప్రత్తిపాడులో దించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మూడు ఎస్సీ నియోజకవర్గాల్లో ప్రత్తిపాడు ఒకటి. ఈ సీట్లలో రెండిటిని మాలలకు, ప్రత్తిపాడు మాత్రం మాదిగ సామాజికవర్గానికి ఇస్తూ వచ్చింది టీడీపీ. గత నాలుగు ఎన్నికల్లో రెండుసార్లు కందుకూరి వీరయ్యకి టికెట్ ఇస్తే 2014లో రావెల కిషోర్ బాబుకు, 2019లో డొక్కా మాణిక్య వరప్రసాద్‌కి టీడీపీ టికెట్లిచ్చింది. ఇందుకు ఒక్క రావెల మాత్రమే గెలిచి మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. వీరిలో రావెల, డొక్కా ఇద్దరూ టీడీపీని వీడారు. దీంతో మాదిగ సామాజికవర్గంనుంచి ప్రత్తిపాడుకు మరో నేతకోసం గట్టి కసరత్తే చేసింది విపక్షపార్టీ. ఈక్రమంలోనే గతంలో గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, కీలకశాఖల ఉన్నతాధికారిగా పనిచేసిన రామాంజనేయులును తెరపైకి తెచ్చింది. డొక్కా మాణిక్యవరప్రసాద్ టీడీపీని వీడినప్పటినుంచీ సీనియర్ నేత మాకినేని పెదరత్తయ్య ప్రత్తిపాడు ఇంచార్జిగా కొనసాగుతున్నారు. అయితే ఎన్నికలు దగ్గరపడుతున్నా ఓసి వర్గ నేత పార్టీ ఇంచార్జిగా ఉండటంపై టీడీపీ కేడర్ కూడా అసంతృప్తిగా ఉంది. ఇదే సమయంలో రావెల కిషోర్‌బాబు మళ్లీ టీడీపీ గూటికి చేరతారని, ఆయనకే టికెట్ ఇస్తారన్న ప్రచారం జరిగింది. అయితే రావెల తిరిగొచ్చే అవకాశాలు లేవని కన్‌ఫం కావటంతో ఇక ఆలస్యం చేయకుండా మాదిగ సామాజికవర్గ నేతను ఇంచార్జిగా పెట్టాలనుకుంది టీడీపీ అధినాయకత్వం. అన్ని లెక్కలూ వేసుకున్నాక మాజీ ఐఏఎస్ రామాంజనేయులుకు ప్రత్తిపాడు బాధ్యతలు అప్పగించింది. వెంటనే రంగంలోకి దిగిన రామాంజనేయులు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత నియోజకవర్గ కేడర్‌ని ముందుండి నడిపిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రత్తిపాడులో ఆయనే పోటీ చేస్తారని ఫిక్సయిపోయారు ప్రత్తిపాడు తమ్ముళ్లు. 2019 ఎన్నికల్లో కర్నూలు జిల్లా కోడుమూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు రామాంజనేయులు. ఈసారి కచ్చితంగా గెలవాలన్న టార్గెట్‌తో వెంటనే రంగంలోకి దిగి ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉన్నారు. వైసీపీనుంచి పోటీకి దిగుతున్న మాజీ హోంమంత్రి సుచరితపై ఈసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలనుకుంటున్నారు ఆ మాజీ ఐఏఎస్. ప్రత్తిపాడులో టీడీపీకి బలమున్నా సరైన అభ్యర్థిని ఎంపిక చేయకపోవడంతోనే విజయం దక్కడం లేదనుకుంటోంది పార్టీ కేడర్. కమ్మ, కాపు ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు ఈసారి పొత్తు కూడా ఉండటంతో? టీడీపీ టార్గెట్ సీట్లలో ప్రత్తిపాడు కూడా ఉంది. 2014లో కూడా జనసేనతో పొత్తు ఉండటంతో రావెల ఇక్కడినుంచి గెలిచారు. దీంతో అదే ఈక్వేషన్ ఈసారి కూడా కలిసొస్తుందన్న నమ్మకంతో గట్టిగానే గురిపెట్టింది టీడీపీ.

# దేశానికి శాస్త్రవేత్తలను అందిస్తున్న రాష్ట్రాల్లోని యూనివర్శిటీల అభివృద్ధికి నిధులు అందేలా చూడండి




**శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మహిళల ప్రమేయం పెరిగేలా ప్రోత్సాహం అందించండి**

**నేషనల్ రీసర్చ్ ఫౌండేషన్ కింద కేటాయింపులను యూనివర్శిటీలకు అందేలా చూడాలి..**

**ఆ నిధులు కోసం సంస్థలు వేచిచూస్తున్నాయి**

**స్పేస్ టెక్నాలజీ కోసం పీఎల్ఐ పథకాన్ని అమలు అంశాన్ని పరిశీలించాలి**

**దేశానికి కీర్తి ఘడిస్తున్న అంతరిక్ష పరిశోదనలు తెలుగునేల ఆంధ్ర నుండి జరగటం గర్వకారణం**

**చంద్రయాన్- 3 ప్రయోగం విజయవంత అంశంపై పార్లమెంట్‌లో జరిగిన సమావేశంలో..వైసీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**

న్యూఢిల్లీ . సెప్టెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి): దేశానికి ఎంతో కీర్తిని ఘడించిపెట్టిన చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం హర్షణీయం అని, ఇంతటి గొప్ప పరిశోధనలు తెలుగునేల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోట నుండి జరగటం గర్వకారణంగా ఉందని వైసీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. చంద్రయాన్ ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగా ఈ రోజు లోక్‌సభలో జరిగిన చర్చ సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ఈ చంద్రయాన్ ప్రయోగంలో భాగం అయిన మెజారిటీ శాస్త్రవేత్తలు దాదాపు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలల వారు కావటం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా కొన్ని అంశాలను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రస్తావించారు. రాష్ట్రాల్లోని యూనివర్శిటీలకు.. రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) కింద గత నాలుగైదు సంవత్సరాలుగా ఏటా రూ. 8,120కోట్లు నిధులు కేటాయింపులు జరుగుతున్నాయి, కానీ వినియోగం 60శాతం కూడా లేదని, ఇందుకు గల కారణాలను కేంద్రాన్ని అడిగితే రాష్ట్రాల నుండి రావాల్సిన 30శాతం 40శాతం నిధులు రావటం లేదని అంటున్నారని అన్నారు. కారణాలు వెతకకుండా ఎందరో శాస్త్రవేత్తలను అందిస్తున్న ఈ యూనివర్శిటీలు నిధులు వాడుకునేలా వెసులుబాటు కల్పించాల్సి ఉందన్నారు. అమెరికా, యూకే వంటి అగ్రదేశాలతో పోల్చుకుంటే మన దేశంలో స్టెమ్(సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం) మహిళా విద్యార్థులు అధికంగా ఉన్నారని, కానీ దేశంలో 14శాతం మంది మాత్రమే స్టెమ్ ఉద్యోగాల్లో ఉంటున్నారని, ఈ సందర్భంలో వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ 4ఏళ్ల క్రితం రూ. 50వేల కోట్లును ప్రముఖ యూనివర్శిటీల అభివృద్ధికి కేటాయించింది, ఇందులో ఒక్క రూపాయి కూడా వాటికి అందలేదు, ఆ నిధుల కోసం సంస్థలు వేచిచూస్తున్నాయని అన్నారు. పరిశోధన రంగానికి అతి తక్కువ నిధులు ఖర్చు చేస్తున్న దేశం మనది, జిడిపిలో కేవలం 0.7శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు ప్రస్తావించారు. స్పేస్ టెక్నాలజీ కోసం పబ్లిక్ లింక్డ్ ఇంటెన్సివ్స్ (పిఎల్ఐ)పథకాన్ని అమలు చేయడం లేదని ప్రస్తావించారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని కూడా మెరుగుపర్చాలని ఆకాంక్షించారు. దేశంలో పేదరికం ఉంటే దానిని మరచి ఎందుకు అంత వ్యయంతో ప్రయోగాలు చేస్తున్నారని పాశ్చాత్య మీడియాలు ప్రశ్నిస్తున్నాయి.. వాటికి సమాధానంగా ఎంపీ ప్రస్తావించారు. సైన్స్, అంతరిక్ష పరిశోధనల సరిహద్దులు దాటాలంటే ఇటువంటి ప్రయోగాలు, ప్రేరణలు జరగాలని తెలిపారు. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశంగా మనం ప్రపంచపటంలో నిలబడాలంటే ఈ ప్రయోగాల్లో ముందంజలో ఉండాలి. రాబోయే తరం కోసం పెద్దకలలు కనాలి అన్నా,, భారతదేశంలో ఏదైనా సాధ్యమవుతుందని రేపటి తరానికి నిరూపించాలన్నా ఈ ప్రయోగాలు చేయాలని ఎంపీ ప్రస్తావించారు.

# బి.సి. రిజర్వేషన్ కోసమే ఢిల్లీలో ధర్నా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బి.సి. సంఘం


**పాల్గొన్న పలు పార్లమెంట్ సభ్యులు**



న్యూఢిల్లీ . సెప్టెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి. ): చట్ట సభల్లో వెనుక బడిన కులాలకు సంబందించిన ఒ.బి.సి. లకు రిజెర్వేషన్ కోసమే ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ బి.సి. సంఘం ఆధ్వర్యంలో జరిగింది అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి లక్ష్మి భీమేష్ తెలిపారు. ఈకార్యక్రమం లో వెనుక బడిన కులాల కు చెందిన పార్లమెంట్ సభ్యులు బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమం గురించి అధ్యక్షులు డాక్టర్ మారేష్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లా అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్నారు అని, ఎట్టి పరిస్థితులలోను చట్ట సభల్లో బి.సి. రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేస్తాము అని తెలిపారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బి.సి. లకు ప్రాధాన్యత ఇస్తున్నారు అని అన్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ బి.సి. లకు అండగా ఉండేది వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో బి.సి. లు అందరూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించండి అని చెప్పారు. బి.సి. నాయకురాలు డాక్టర్ అనసూరి పద్మ లత మాట్లాడుతూ మహిళలకి చట్ట సభల్లో ముప్పై మూడు శాతం రిజర్వేషన్ ఇచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదములు అని, ఆదే విధంగా బి.సి. లకు కూడా రిజర్వేషన్ ఇవ్వాలి అని కోరారు. శ్రీ కాంత్ గౌడ్ హిందూ పురం బి.సి. సంఘం నాయకులు మాట్లాడుతూ తప్పనిసరిగా చట్ట సభల్లో బి.సి. రిజర్వేషన్ కావాలి అని నినాదం చేశారు, మరొక మహిళా నాయకురాలు బేబీ రాణి మాట్లాడుతూ బి.సి. రిజర్వేషన్ కావాలి అని కోరారు. చివరిగా ఆంధ్రప్రదేశ్ బి. సి సంఘం రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి లక్ష్మి భీమేష్ మాట్లాడుతూ డేబ్బయ్ ఐదు సంవత్సరాలనుండి ధనవంతులు చట్ట సభల్లో కి వెళుతున్న తరుణం లో దేశం లో అధిక జనాభా కలిగిన బి. సి లకు రిజర్వేషన్ ద్వారానే వారికి చట్ట సభల్లో అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గుజ్జు కృష్ణ, రాజ్ కుమార్, పితాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించిన రాష్ట్ర సంస్కృత విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి

**నిరసన దీక్షలు సంఘీభావం తెలిపిన వెదురు కుప్పం మండల నాయకులు**




ప్రజా పాలన నెల్లూరు– ప్రతినిధి :చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేసి ప్రభుత్వ దాస్టికానికి రిలే నిరసన దీక్ష తొమ్మిదో రోజు భాగంగా బాబుతో నేను అనే కార్యక్రమంలో జీడి నెల్లూరు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ్వతం వైకిరిని ఖండిస్తూ రాష్ట్ర రైతు నాయకులు అధ్యక్షులు మనోహర్ నాయుడుతో రాష్ట్ర సంస్కృత విభాగం ప్రధాన కార్యదర్శి మునిచంద్ర రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చేయడానికి చాలా బాధాకరమని మచ్చలేని నాయకుడు అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన మహోన్నత వ్యక్తి 14 సంవత్సరాలు సీఎంగా 45 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిని ఎలాంటి ఆధారాలు లేకుండా ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం క్లస్టర్ ఇంచార్జ్ కోనేరు చంగల్రాయ రెడ్డి జిల్లా నాయకులు కొమరగుంట గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ముని రాజారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# పురందేశ్వరీ ఒంటరి పోరాటం



విజయవాడ, సెప్టెంబర్ 21, :ఆంధ్రప్రదేశ్ బీజేపీ విచిత్రమైన పరిస్థితుల్లో ఉంది. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మాత్రమే అప్పుడప్పుడు ప్రెస్ మీట్లు పెడుతున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కానీ ఇతర నేతలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రాజకీయంగా అత్యంత సున్నితమైన అంశాలపై ఇప్పుడు హాట్ హాట్ డిబేట్స్ జరుగుతున్నాయి. కానీ బీజేపీ వాయిస్ మాత్రం ఎక్కడా వినిపించడం లేదు. ఆ పార్టీలో సీనియర్లు , మీడియాతో తరచూ మాట్లాడేవాళ్లు అంతా ఏమయ్యారన్న చర్చ జరుగుతోంది. అదే సమయంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పురందేశ్వరిని టార్గెట్ చేసినా ఎవరూ స్పందించడం లేదు. ఏపీలో మద్యం పేరుతో కుంభకోణం జరుగుతోందని పురందేశ్వరి కీలక లెక్కలు వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్‌లో మద్యం ద్వారా రూ. 20 వేల కోట్ల ఆదాయం వస్తోందని చెబుతున్నారని, వాస్తవానికి ఏడాదికి రూ. 56,700 కోట్ల ఆదాయం వస్తోందని తెలిపారు. మరి మిగిలిన రూ. 36,700 కోట్ల సొమ్ము ఎటు పోతోందని ఆమె ప్రశ్నించారు. ఇంతకన్నా పెద్ద కుంభకోణం ఉంటుందా? అని అన్నారు. దీనిపై సీబీఐ విచారణకు ఆదేశిస్తే నిజానిజాలు వెలుగు చూస్తాయన్నారు. ఈ అంశంపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని అంటున్నారు. పురందేశ్వరి తీవ్రమైన ఆరోపణలు చేసిన తర్వాత కూడా బీజేపీ నేతలు ఎవరూ దీనిపై స్పందించలేదు. ఏపీ బీజేపీకి చెందిన సీనియర్ నేతలంతా సైలెంట్ మోడ్ లో ఉన్నారు. సోము వీర్రాజు నుంచి జీవీఎల్ నరసింహారావు వరకూ ఎవరూ నోరు మెదపడం లేదు. గతంలో జీవీఎల్ ప్రతి వారాంతంలో హడావుడి చేసేవారు. విశాఖలో కచ్చితంగా ప్రెస్ మీట్లు పెట్టేవారు. ఇప్పుడు ఆయన కూడా సైలెంట్ అయ్యారు. సత్యకుమార్ లాంటి నేతలు కూడా ఏపీ రాజకీయాలపై మాట్లాడటం తగ్గించారు. ఇక ప్రతి సందర్భంలో మీడియాలో బీజేపీ తరపున గట్టిగా వాదించే విష్ణువర్ధన్ రెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా సైలెంట్ అయిపోయారు. పురందేశ్వరి వ్యవహారశైలి కారణంగానే వీరంతా సైలెంట్ అయిపోయారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పురందేశ్వరి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూండటంతో… ఆమె మాటను సీనియర్లు పట్టించుకోవడం లేదంటున్నారు. పురందేశ్వరిని టార్గెట్ చేసి విజయసాయిరెడ్డి వంటి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో సోమ వీర్రాజుపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పార్టీలో నేతలంతా వారిపై విరుచుకుపడేవారు. కానీ ఇప్పుడు పురందేశ్వరిని టార్గెట్ చేసినా ఎవరూ మాట్లాడటం లేదు. అ?లాగే బండి సంజయ్ పై పేర్ని నాని కూడా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కానీ ఏపీ బీజేపీ నుంచి అంత స్పందన రాలేదు. ఎవరూ కౌంటర్ ఇవ్వలేదు. ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా సేవా పఖ్వాడా కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర పార్టీ పిలుపునిచ్చింది. కానీ ఎక్కడా చేయడం లేదు. పురందేశ్వరి మాత్రం పుట్టిన రోజు నాడు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏపీ బీజేపీలో లో పురందేశ్వరి అధ్యక్షురాలిగా వచ్చిన తర్వాత జోష్ రావాల్సింది పోయి నీరసం వచ్చిందన్న అభిప్రాయంలో ఆ పార్టీ క్యాడర్ ఉన్నారు.


# 9వ రోజు ఎస్సీ నాయకులు రిలే నిరాహార దీక్షలు

**సియం నీకు రోజులు దగ్గర పడ్డాయి – మాజీ ఎమ్మెల్యే రావి**



గుడివాడ : కక్షతో పాలన చేస్తున్న సియం జగన్‌మోహనరెడ్డి డౌన్, డౌన్ నీ పాలనకు రోజుల దగ్గర పడ్డాయి నికు మళ్ళి జైయిల్ జీవతం తప్పదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అగ్రహాం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 9వ రోజు రిలే నిరహారదీక్షలు టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ నాయకుడు కొడాలి రామరాజు అధ్వర్యంలో ఎస్సీ నాయకులు రిలే నిరహారదీక్షలు నిర్వహించారు. దీక్షలు చేస్తున్న ఎస్సీ నాయకులకు పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ చంద్రబాబును ఆక్రమంగా అరెస్టు చేసిన జగన్‌మోహనరెడ్డికి ప్రజలు బుద్ధి చేపేందుకు సిద్దంగా ఉన్నరన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకర్ల సురేష్, రేమల్లె రజనీకాంత్, పులవర్తి డేవిడ్, పిల్ల సాల్మన్, దాసు శ్యాంప్రసాద్, కర్రే వెంకటగిరి, కంచర్ల సుధాకార్, మద్దాలి ఇసాక్, రామకూరి సాల్మన్‌రాజు, చత్రగడ్డ రవికుమార్, మెండు రమేష్, తేరా మార్కరాజు, దొండపాటి మహేష్, నందమూరి రాజశేఖర్, అద్దంకి మాణిక్యాలరావు, అందుకుల దావీదు, పెనుమాల కాంతారావు, కొంత రాజు, కొప్పుల రాజేంద్రప్రసాద్‌కుమార్, ఐనంపూడి సురేష్, ఎండ్లూరి కుమార్, నిమ్మగడ్డ నాగశాస్త్రి, లేళ్ల నాగరాజు, తోట అనిల్, ఇంటూరి రాజేశ్వరరావు, బలసాని యోహాన్, పాగోల్ అనిల్‌కుమార్, ఉప్పలపాటి లవకుమార్, యుద్దనపూడి విజయ్‌కుమార్, యద్దనపూడి సాల్మన్ ఎల్లమెల్లి విజయకుమార్, బాలసాని జాన్సన్, సంద్రపాటి రవీంద్ర, గుడివాడ శ్రీను, రేమల్లె వీరస్వామి, పంది నాగరాజు, ఇలపర్తి రాఘవేంద్ర, గొల్లమందల ఆశీర్వాదం, శ్యామల సుందర్రావు, రేమల్లె వీరబాబు, కుర్మా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మృతదేహానికి జనసేన ఆర్ అంత్యక్రియలు



గుడివాడ : అనాధ మృతదేహానికి అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన జనసేన నాయకుడు సేవకు మరో రూపంగా నిలచిన డా।। మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) అభినందనీయుడని పలువురు కోనియాడారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అనారోగ్యంతో ఒక వృద్దుడు చనిపోవడంతో ఆ ఊరి ప్రజలకు తెలియజేయడంతో ఎవరు రాకపోవడంతో పోలీసుల సూచనలతో జనసేన నాయకుడు మాచర్ల అన్ని తామై అంత్యక్రియలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్‌కె చేస్తున్న సేవ గొప్పదన్నారు. గుంట కోడూరు గ్రామానికి చెందిన నవగట్ల పాపారావు అనే వ్యక్తి అనారోగ్యంతో చనిపోవడంతో ఆ గ్రామ ప్రజలు ఎవరు పట్టించుకోకపోవడంతో, వెంటనే స్పందించి ఆర్‌కె అంతక్రియలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శివ, చరణ్, జన సైనికులు పాల్గొన్నారు.

# రూరల్ సిఐగా ఏసుబాబు




గుడివాడ : గుడివాడ రూరల్ సిఐగా కొండా ఏసుబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు గతంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ నుండి బదిలీపై గుడివాడ రూరల్ సిఐగా రావడం జరిగింది.

# 4వ రోజు శ్రీ చందన గణపతిగా స్వామి వారి దర్శనం



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో గురువారం గణపతి నవరాత్రి మహెూత్సవాల భాగంగా 4వ రోజు శ్రీ చంద్రన గణపతి అలంకారంలో భక్తులకు దర్శినమిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రలో ఓరియంటేషన్ ప్రోగ్రాం




నరసాపురం, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సదస్సులో డిప్లమో ప్రిన్సిపాల్ కిరణ్మయి పాల్గొని మాట్లాడుతూ కొత్త సిలబస్ సి 23 ఈ సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు కళాశాలలో ఉన్న 6 కోర్సులపై వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, పి పండరీనాథులు మాట్లాడుతూ డిప్లమో చదివి ఇంజనీరింగ్ చదివే వారికి ఎక్కువ ఉత్తీర్ణత శాతంతో పాటు ప్రభుత్వ శాఖలలో మంచి ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీహరి మాట్లాడుతూ 18 సంవత్సరాలకే ఉద్యోగ అర్హత ఉండే ఏకైక సాంకేతికవిద్య డిప్లమా అని కేవలం డిప్లమో చదివిన విద్యార్థులకే కొన్ని కొలువులు ఉన్నాయని అన్నారు. కళాశాల కోశాధికారి కె .వెంకటేశ్వరస్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి పాలిటెక్నిక్ విద్య సులభతరం చేశారని ఈ డిప్లమా రత్నాలలో వజ్రంగా మెరువచ్చని అన్నారు. కళాశాల చైర్మన్ కె.వి సత్య నారాయణ మాట్లాడుతూ భారతదేశ నైపుణ్యతకు పుట్టినిల్లని భారతీయులకు ఈ విద్య వెన్నతో పెట్టిన విద్యని కేవలం డిప్లమో చదివే పిల్లలకే అమ్మఒడి మరియు వసతి దీవెన మొదలైనవి ఏడాదికి సుమారు 40 వేల ఆర్థిక సాయం పొందవచ్చునని తెలిపారు. ఎంచుకున్న కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి తమ కలలను సాకారం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతు తెలిపిన వీర మహిళలు



భీమవరం, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలకు జనసేన పార్టీ వీరమహిళలు సంఘీభావం తెలుపుతూ చెవిలో పువ్వులతో నిరాహారదీక్ష చేశారు. దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుకు వస్తున్న ఆదరణనుచూసి తట్టుకోలేని జగన్ చంద్రబాబు ముఖ్యమంత్రి కాకూడదనే కుట్రలతో కేసులుపెట్టి జైలుకు పంపడం ప్రజలందరూ గ్రహించారని త్వరలోనే జగన్ కు ప్రజలు గుణపాఠం చెప్పనున్నారన్నారు. వీరవాసరం జనసేన ఎంపీటీసీ గొల్లపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు తెలిపి రానున్న ఎన్నికలలో కలిసి పనిచేస్తామని తెలియజేయడం శుభ సూచకమన్నారు. ఈ కార్యక్రమంలో వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ, సయ్యద్ నదీమబేగం, ఎండి.షబీనా, బి.పద్మ, గంధం రాధా, జనసేన వీరమహిళలు, ఎంపీటీసీలు గుల్లపల్లి విజయలక్ష్మి, వి.వెంకటలక్ష్మి, ఇందుకూరి విజయ కుమారి, వార్డు మెంబర్లు ఆకుల మౌనిక, జడ్డు గంగా భవాని, రొంగల కృష్ణవేణి, టిడిపి నాయకులు టి.అరుణ, పి.రాఘవ, ఎస్.వెంకటరమణ, బి.ఝాన్సీ, ఎ.రమణ, జి.కొండమ్మ, ఎస్.శ్రీదేవి, ఎండి.ముంతాజ్, ఎండి.షఫీనా తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వీరికి సంఘీభావంగా భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్, కృష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, వీరవాసరం మండల ప్రధాన కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యం చంద్రబాబు విడుదల కోరుతూ నిరసన



గుడివాడ : మచిలీపట్నం పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి ఆధ్వర్యంలో గురువారం గుడ్లవల్లేరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రబాబు విడుదల చేయాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సురేంద్ర, నారగాని వంశీ, కాసాని శ్రీరామ్, బొర్రా ఆదిత్య, మాదాసు ప్రసాద్, కొసరాజు ఉపేంద్ర, బెజవాడ రాంబాబు, జగదీశ్, ఈడే నాగబాబు, మురాల నరేష్, నాగూర్, పాపారావు, ఇషాక్, భాను, ప్రేమ్, నితీష్ పాల్గొన్నారు.

# గురజాడ వెంకట అప్పారావు జయంతి



ప్రజా పాలన న్యూస్ . వెదురు కుప్పం మండలం కేంద్రంలో ఈరోజు నిర్వహించిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు (1862 సెప్టెంబర్ 21 – 1915 నవంబర్ 30) గారి జయంతి ఉత్సవాలు డా. వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. విద్యార్థులను ఉద్దేశించి అధ్యక్ష ప్రసంగం చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ శారద గారు, దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా, వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టవోయి అంటూ దేశభక్తి గీతం రాయడమే కాకుండా బాధ్యత కలిగిన పౌరుడిగా సమాజాన్ని ఉద్ధరించే రచనలు గురజాడ రాశారన్నారు. తన జాడలు ప్రజలు ఆచరించి నడవతగ్గ జాడలుగా సమాజం గుర్తించిందన్నారు. ఒకవైపు విజ్ఞానం సమాజాన్ని నడిపిస్తుంటే మరోవైపు దురాచారాలు మూఢనమ్మకాలు సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు. అందుకే వందల సంవత్సరాలు గడుస్తున్న ఆయన రచనలు సమాజాన్ని నడిపిస్తునే ఉన్నాయన్నారు. తెలుగు శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా. ప్రభాకర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొనీ మాట్లాడారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా.కె. భీమ మోహన్ రావు మాట్లాడుతూ కన్యాశుల్కం లాంటి ఎన్నో దురాచారాలు సమాజాన్ని పీడిస్తున్న రోజుల్లో నిస్వార్థంగా దేశాన్ని ప్రేమిస్తున్నానంటూ సమాజానికి సందేశాన్నిస్తూ, సమాజోద్ధరణకు వందల ఏడ్లు గుర్తుండే రచనలు చేశారన్నారు. ఆయన రచనలు ఎందరో రచయితలకు సంఘసంస్కర్తలకు, బాధ్యత గల పౌరులకు ఆదర్శంగా నిలిచాయన్నారు. వీరి రచనల మీద ఇప్పటికీ ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. నేటి తరం గురజాడ గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్నాటకానికి త్వరలోనే తెర

**ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు**

**వైసీపీకి టీడీపీ నాయకుల హెచ్చరిక**

**తొమ్మిదో రోజు కొనసాగిన రిలే దీక్షలు**





పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి.): తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 9వ రోజు గురువారం నరసరావుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు టీడీపీ కార్యాలయం వద్ద రిలే నిరసన దీక్షలు కొనసాగించారు.తెలుగు రైతు నాయకులు సారథ్యంలో అధిక సంఖ్యలో దీక్షలో పాల్గొన్నారు.ముఖ్యమంత్రి జగన్నాటకానికి ప్రజలు తెరదించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు హెచ్చరించారు.ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు టీడీపీ అదరదు... బెదరదని,సంక్షోభాలు తెలుగుదేశం పార్టీకి కొత్తేమీ కాదని అన్నారు.ఇబ్బందులను ఎదుర్కొనే సత్తా తమ పార్టీ శ్రేణులకు ఉందని అన్నారు.'మా నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసి తాత్కాలికంగా రాక్షసానందం పొందొచ్చు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకతప్పదు' అని వైసీపీ నాయకులను హెచ్చరించారు.ప్రభుత్వ కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని ప్రజలందరూ ఇప్పటికే నిర్ధారణకు వచ్చారని, దీని ప్రభావం ఏమిటో వైసీపీకి వచ్చే ఎన్నికల్లో తెలిసొస్తుందని అన్నారు.చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గురువారం తొమ్మిదో రోజు రిలే దీక్షలను కొనసాగించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షతన వహించారు.పమిడిపాడు గ్రామ సీనియర్ నాయకులు పూనాటి రామదాసు "బాబుతో నేను" ప్లకార్డు పట్టుకుని సంఘీభావం తెలిపారు.సాయంత్రం నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,పార్టీ క్రమశిక్షణ సంఘం నెంబర్ గుంటుపల్లి నాగేశ్వరావులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,పూదోట రాయన్న,బొడ్డపాటి పెరయ్య,గొట్టిపాటి జనార్దన్ బాబు,వాసిరెడ్డి రవి,పులిమి రామిరెడ్డి,మక్కెన ఆంజనేయులు,కడియం కోటి సుబ్బారావు,కొల్లి వెంకటేశ్వర్లు,దండ శివరామకృష్ణ,అబ్బూరి శ్రీనివాసరావు కుమ్మేత కోటి రెడ్డి,మబు,కనుమూరి రమేష్,కూరాపటి శ్రీనివాసరావు, దూగ్గెంపూడి వీరయ్య చౌదరి,కనుమూరి లక్షి,క్రోసూరి రాధిక, రాజ్యలక్ష్మి, గిద్దల వెంకటేశ్వర్లు, అంజయ్య, సైదరావు,రామారావు,శ్రీనివాసరావు సీపీఐ నాయకులు బుడే సాహెబ్,కాసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 22, సెప్టెంబరు 2023

## సీమ ప్రజాప్రతినిధులారా...

# మీకేమీ పట్టదా?

శ్రీశైలం జలాశయం ఆధారంగా నిర్మింపబడుతున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గత వారం వెట్ రన్ గావించారు (వాస్తవంలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు). శ్రీశైలంలో 800 అడుగుల నీటి మట్టం ఉన్నా నీళ్లు తీసుకొనే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకాన్ని 90టియంసిలు సామర్థ్యంతో నిర్మించుతున్నది. దీనికి తోడు మరొక 30టియంసిల సామర్థ్యంతో ప్రతిపాదనలో ఉన్న డిండి పథకానికి దీని నుంచే నీటి సరఫరా జరగాల్సి వుంది. వాస్తవంలో ఇది కొత్త ప్రాజెక్టు. రాష్ట్ర విభజన చట్టం 11వ షెడ్యూల్?లో పేర్కొన్న ప్రాజెక్టుల జాబితాలో ఈ పథకం లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఇరు రాష్ట్రాలు కొత్తగా ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టదలచినా విభజన చట్టం మేరకు అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి. తత్ఫలితంగా 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా వ్యతిరేకించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో పాటు దిండి ఎత్తిపోతల పథకాల నిర్మాణాన్ని నిలిపివేయాలని తీర్మానం చేయించారు. కానీ మొండివాడు రాజుకన్నా బలవంతుడన్నట్లు తెలంగాణ ప్రభుత్వం ఈ పథక నిర్మాణాన్ని కొనసాగించింది. తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడింది. ఇరువురు ముఖ్యమంత్రులు కొన్నాళ్లు బహిరంగంగా 'అలాయ్ బలాయ్' ఆడారు. 2019లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కాంచీపురంలో దైవ దర్శనానికి వెళ్లి వస్తూ, నగరిలో ఇప్పటి మంత్రి రోజా ఇంట ఆతిథ్యం తీసుకొంటూ, రాష్ట్రంలో యువ నాయకత్వం ఏర్పడిందని, రాయలసీమను ఇరువురు ముఖ్యమంత్రులు రతనాల సీమ చేస్తామని డాంబికాలు పలికారు. కొసమెరుపు ఏమంటే- ఇది జరిగిన రెండు రోజులకే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రెండు టియంసిల నీటిని అధికంగా తీసుకొన్నదని తెలంగాణ ప్రభుత్వం నదీ యాజమాన్య బోర్డుకు ఫిర్యాదు చేసింది!తర్వాత కేంద్ర జల వనరుల శాఖ మంత్రి షెకావత్ ఆధ్వర్యంలో జరిగిన రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో శ్రీశైలం జలాశయం నుంచి 90 టియంసిలు నీటిని తోడుకొనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నోరు విప్పలేదు. పైగా కృష్ణా నదీ జలాలు తిరిగి రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ డిమాండ్ చేస్తే కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అమలులోనికి వస్తే తనకు రాజకీయ జన్మనిచ్చిన రాయలసీమ శాశ్వతంగా ఎడారి అవుతుందన్న ఆలోచన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేకపోయింది. తెలంగాణ డిమాండ్ చేస్తున్నట్లు మరొక ట్రిబ్యునల్ నియమింపబడితే, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఆ పాటికే నిర్మాణం పూర్తి అయితే, నీటి కేటాయింపులు తప్పదు. ఇదే జరిగితే ఆంధ్రప్రదేశ్‌తో పాటు రాయలసీమ ప్రయోజనాలకు దెబ్బ తప్పదు. 2016లో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ తీర్మానాన్ని గుర్తు చేయకపోవడమే నాటి విషాదం. తుదకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అట్టహాసంగా ప్రకటించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ రెండు పథకాలకు గ్రీన్ ట్రిబ్యునల్ బ్రేక్ వేయడం అందరికీ తెలిసిందే. ఒక పక్క పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గ్రీన్ ట్రిబ్యునల్ ఆంక్షలు వున్నా నిర్మాణం కొనసాగిస్తూ, మరోవైపు కేంద్రం నుంచి పర్యావరణ అనుమతులు సాధించారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్. నీటి కేటాయింపులు లేకున్నా ఎత్తిపోతల పథకం వెట్ రన్ పూర్తి చేశారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు అడగడం లేదు? న్యాయపరమైన చర్యలు ఎందుకు చేపట్టడం లేదు? ప్రాజెక్టు పూర్తి కాకున్నా ఎన్నికల స్టంట్‌గా పథకం వెట్ రన్ సాగిస్తుంటే అడ్డుపడి తన మిత్రునికి ఇబ్బంది కలుగకూడదని ముఖ్యమంత్రి మౌనం పాటిస్తున్నారేమో. కనీసం సీమ ప్రజాప్రతినిధులైనా బహిరంగంగా గాని, పార్టీ సమావేశాల్లో గాని రాయలసీమకు ముమ్మందు జరిగే నష్టాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎందుకు తీసుకు రావడం లేదు? విషాదకరమైన అంశం ఏమిటంటే సీమ పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నవారు కూడా పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడుతున్నారే గాని తెలంగాణ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకుంటున్న చర్యలతో ముమ్మందు రాయలసీమకు వాటిల్లే కష్ట నష్టాల గురించి న్యాయపరమైన అంశాల గురించి అంతగా పట్టించుకోవడం లేదు. 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత దేశంలో ప్రతి నదీ జలాల పంపిణీ మొత్తం ట్రిబ్యునల్స్ పరిధిలోనికి వెళ్లింది. వాస్తవంలో బచావత్ ట్రిబ్యునల్ కూడా గతంలో కోస్తా జిల్లాలకు కర్ణాటక ఎంత మొత్తుకున్నా ఆ పాటికే ప్రాజెక్టుల నిర్మాణం జరిగినందున అధికంగా నీటి కేటాయింపులు చేసింది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు వివరంగా అధ్యయనం చేస్తే ఈ అంశం బోధపడుతుంది. దురదృష్టం కొద్దీ అందరూ రాయలసీమకు అన్యాయం చేశారు. సీమ అస్తిత్వ ఉద్యమకారులు ఇప్పటికైనా పెండింగ్ ప్రాజెక్టుల డిమాండే కాకుండా న్యాయపరమైన పోరాటం మొదలు పెట్టవలసి వుంది. చాలా మందికి గుర్తు వుండవచ్చు. 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశం కూడా హైకోర్టు ఆదేశాలతో జరిగింది.ఇంత జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మౌనం పాటిస్తున్నారు. తత్ఫలితంగా శ్రీశైలం జలాశయంపై ఆధారపడిన రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఈ అంశంలో ఉద్యమకారులు ఎవరైనా కోర్టుకు వెళ్లి వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరగాలని కోరవలసి వుంది. అదే జరిగితే అప్పుడైనా ముఖ్యమంత్రి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఏ వైఖరి తీసుకుంటారో బహిర్గతమౌతుంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొత్త ప్రాజెక్టు అని, పైగా దానికి నీటి కేటాయింపులు లేకున్నా శ్రీశైలం జలాశయం నుంచి నీళ్లు తీసుకోవడం అన్యాయమని అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అభ్యంతరం వ్యక్తం చేసేట్టుగా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవలసి వుంది.ముఖ్యమంత్రి కేసీఆర్ నిత్యం కేంద్ర ప్రభుత్వంతో పేచీ పడుతున్నారు. అయినా కేంద్ర జల వనరుల శాఖలో వున్న బలమైన లాబీతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు తెచ్చుకొన్నారు. అయితే కేంద్ర జల సంఘం నీటి కేటాయింపులు ఇవ్వకుండా డీపీఆర్ తిప్పి పంపింది. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర జలవనరుల శాఖలో తెలంగాణకు ఉన్నట్లు లాబీ లేదు. నీటి కేటాయింపులు లేకుండా ఎత్తిపోతలు సాగిస్తున్నారని తుదకు ఉద్యమకారులు హైకోర్టు తలుపు తట్టే అవకాశం ఉంది. మరో విషాదమేమంటే కేంద్ర ప్రభుత్వంతో నిత్యం అంటకాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం రాయలసీమ ఎత్తిపోతల పథకానికి, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణకు పర్యావరణ అనుమతులు తెచ్చుకోలేకున్నారు.

## దళిత బహుజనులకు...

# ద్రోహం చేస్తున్న పాలకులు

ఈనాడు భారతదేశం సభ్య ప్రపంచం ముందు అనేక విషయాల్లో వెనుకబడి వుండడానికి కారణం ఆర్థిక, సామాజిక సమతుల్యత లోపించడమే. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించే క్రమంలో ఆర్థిక, సాంఘిక, సమానత్వాన్ని మనం సాధించలేక పోతే భారతదేశం సమతుల్యతను కోల్పోయి సమాజం రెండు శ్రేణులుగా చీలిపోతుంది అన్నారు. అంతర్గత వైరుధ్యాలు ముమ్మరమవుతాయి. జీవించే హక్కుకు భంగం కలిగించే నియంతృత్వ చర్య ఏదైనా రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తుందని చెప్పారు. ఈనాడు భారతదేశంలో అంతర్గతంగా నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి మధ్య పెద్ద యుద్ధంలో వుంది. పాలకులు హక్కులను కాలరాసే పనిలో తమ వ్యక్తిత్వాన్ని, అస్తిత్వాన్ని కోల్పోతున్నారు. భారతదేశ జనాభాలో 6% మంది దగ్గర 50% (శాతం) సంపద పోగుబడి ఉందంటే పాలకులు ధన స్వామ్యానికి ఊడిగం చేస్తున్నారని అర్థం. నిజానికి భారత పాలకులు పేదరిక నిర్మూలనకు అని 1980 నుండే అనేక పథకాలను ప్రవేశపెడుతూ వచ్చారు. మొదటి ప్రణాళికలో (1963) సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం ప్రవేశపెట్టారు. మూడవ ప్రణాళికలోనే (1963) అధిక దిగుబడి వంగడాల పథకం, క్షామ ప్రాంతాల అభివృద్ధి పథకం ప్రవేశపెట్టారు. నాలుగవ ప్రణాళికలో (1971) చిన్న రైతుల అభివృద్ధి ఏజెన్సీని ప్రవేశపెట్టారు. నాలుగవ ప్రణాళిక (1970-1972)లోనే రైతుల వ్యవసాయ కూలీల అభివృద్ధి ఏజెన్సీ ఉద్యోగ హామీ పథకం ప్రవేశపెట్టారు. ఐదవ ప్రణాళిక (1975) కమాండ్ ఏరియా అభివృద్ధి పథకం ప్రవేశపెట్టారు. ఐదవ ప్రణాళిక (1975) కమాండ్ ఏరియా అభివృద్ధి పథకం, పనికి ఆహార పథకం, అంత్యోదయ పథకం (1977) ప్రవేశపెట్టారు. ఆరవ ప్రణాళికలో (1979) గ్రామీణ యువతకు స్వయం ఉపాధి కోసం శిక్షణా పథకం ప్రవేశపెట్టారు. ఆరవ ప్రణాళికలోనే (1980) జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రవేశపెట్టారు. ఏడవ ప్రణాళికలో (1985) సమీకృత గ్రామీణ అభివృద్ధి పథకం ప్రవేశపెట్టారు. ఏడవ ప్రణాళిలోనే (1989) జవహర్ రోజ్‌గార్‌యోజన ఉపాధిహామీ పథకం, ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన పథకాలు ఎనిమిదవ ప్రణాళికలో (1993) ప్రవేశపెట్టారు. తొమ్మిదవ ప్రణాళికలో (1997) జవహర్ గ్రామ సమృద్ధి యోజన ప్రవేశపెట్టారు. తొమ్మిదవ ప్రణాళికలోనే (1999) స్వర్ణ జయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన ప్రవేశపెట్టారు. తొమ్మిదవ ప్రణాళికలోనే (1997) స్వర్ణ జయంతి పట్టణ రోజ్‌గార్ యోజన ప్రవేశపెట్టారు. తొమ్మిదవ ప్రణాళికలోనే అన్నపూర్ణ అంత్యోదయ అన్నయోజన(2000), సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (2001), జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథం (2006), పదవ ప్రణాళికలో ప్రవేశపెట్టారు. తొమ్మిదవ ప్రణాళికలోనే (2000) ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ప్రధానమంత్రి గ్రామోదయ యోజన ప్రవేశపెట్టారు. పదవ ప్రణాళికలో (2005) జాతీయ పనికి ఆహార పథకం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ పథకం ప్రవేశపెట్టారు. పదకొండవ ప్రణాళికలో (2007) ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకాలు ప్రవేశపెట్టారు. పదకొండవ ప్రణాళికలో (2010) ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజనను ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన (2010) పథకాలు ప్రవేశపెట్టారు. పదకొండవ ప్రణాళికలోనే రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. పదకొండవ ప్రణాళికలోనే రాష్ట్రీయ స్వాస్థ్య భీమా యోజన, సావాభిమాన్ యోజన (2011), నేషనల్ రూరల్ స్వాస్థ్య యోజన (2011) పథకాలు ప్రవేశపెట్టారు. 12వ ప్రణాళికలో (2015) మే 9న అటల్ పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. 12వ ప్రణాళికలోనే (2015), దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కెనాల్ యోజన, డిజిటల్ ఇండియా (2015) గ్రామీణ జనధన్ యోజన పథకం (2015), ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (2015), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (2015), ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన (2015), ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (2015), నేషనల్ అర్బన్ లైవ్‌లీ హుడ్ మిషన్ (2014), (ఖీతీఊఋఎ) హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ మరియు అగ్‌మెంటేషన్ యోజన (2013), సుకన్య సమృద్ధి యోజన (2015), ూఝతీ జఊఅవం వీఱంంఱశీఅ (2015), ూవీ=ఖు (ఱ్ఖశ్రీ వీఱంంఱశీఅ =వజ్ఖఱశీఅ ఖఅ బతీఝఅ ంతీఖఅంటశీతీఝఱశీఅ



(2015), ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (2015) ప్రధానమంత్రి ఉజ్వల యోజన (2015) ూఖఅ బజూ ×అఎఋ (2016), ప్రధాన భారతీయ జన ఔషధి కేంద్రం (2015) పథకాలను ప్రవేశపెట్టారు. ఈ స్కీములన్నీ దాదాపు 80% విఫలం అవ్వడానికి కారణం ఏమిటి? పాలకులు అధికారులు కలిసి అవినీతి ఊబిలోకి ఈ స్కీములను నెట్టి వేశారు. ఎక్కువగా గ్రామమే పునాదిగా రూపొందిన ఈ పథకాలు విఫలం అవ్వడం వలన. ప్రజలు గ్రామాలను వదిలి పట్టణాలకు వలస కార్మికులయ్యారు. పౌష్టికాహార లోపం వల్ల శక్తి హీనులయ్యారు. అనారోగ్యం, రక్తలేమితో వారు బాధపడుతున్నారు. రక్తం లేకపోవడం వల్ల నీరసం, నిద్రాణత, అనాశక్తి, వారిని కమ్మేస్తుంది. ఊరిలో వారి పేరు మీద ఇళ్ళ స్థలం, భూమి, ఉపాధి లేకపోవడం వల్ల వారు ఈసురోమంటున్నారు. జీవితం దుర్భరం అయి, బిందె, చెంబు తాకట్టులోకి వెళుతున్నాయి. అనారోగ్యం వచ్చినపుడు వారు అప్పులు చేసి తీర్చలేక ఊళ్ళు వదిలిపెడుతున్నారు. రక్తం పట్టాలంటే పండ్లు, పాలు, గుడ్లు, కూరగాయలు పప్పులు తినాలి. వారికి ఆ స్తోమతలేక వారు ఎముకల గూడుగా మిగులుతున్నారు. కళ్ళల్లో కాంతి తగ్గిపోతుంది. మగవాళ్ళయితే తాగుడుకు బానిసలై అర్థాంతరంగా వెళ్ళిపోతున్నారు. ఒక భర్త చనిపోవడం అంటే కుటుంబానికి వెన్నుపూస విరిగిపోవడమే. ఆ కుటుంబంలో విధవరాలు ఎన్నో కష్టాలుపడి పిల్లలను పెంచుకోవాలి. నిజానికి ఇప్పుడు ప్రతి ఊరిలో 20, 30 మంది విదవరాళ్ళు ఉన్నారు. వారి పిల్లలకి మధ్యాహ్న భోజనం వరకు ఏ ఆహారం లేకుండా బడికి వెళుతున్నారు. నిజానికి మొదటి పిరియడ్ ఇంగ్లీష్ తరువాత లెక్కలు, సైన్స్ ఉంటాయి. అయితే అవి వినలేక సోలిపోయి బెంచి మీద వాలుతున్నారు. చాలా అత్యున్నత సంపన్నమైన భారతదేశంలో ఒక పిల్లవాడికి పొద్దుట ఆహారం పెట్టలేని స్థితి ఉన్నదంటే ఎంతటి దౌర్భాగ్య స్థితో అర్థం చేసుకోవాలి. మరోవక్క కోట్లకు పడగలెత్తిన వారు పార్లమెంటుని ఏలుతున్నారు. ఈ రోజున ఎన్నికలలో గెలవాలి అంటే సామాజిక మాధ్యమాల్లో సొంత డప్పులు, మందు, మాంసాహార విందులకు కోట్లకు కోట్లు వెదజల్లుతూ చివర్లో ఒక్కో ఓటుకు అయిదారు వేల రూపాయల చొప్పున పంచేందుకు వెనకాడనివారే ఎక్కువమంది ఇప్పుడు నాయకులవుతున్నారు. అధిక శాతం పార్టీలు అటువంటి వారికే అభ్యర్థిత్వాలను కట్టబెడుతున్నాయి. దేశీయంగా ప్రజాస్వామ్యంపై డబ్బు పెత్తనం పెరుగుతూ వస్తున్న కొద్దీ చట్ట సభల్లో శ్రీమంతుల సంఖ్య సైతం ఎగబాకుతుంది. 2004లో లోక్‌సభకు ఎన్నికైన వారిలో 30 శాతం కోటీశ్వరులైతే 2019కి వచ్చే సరికి అటువంటివారు 88 శాతానికి చేరారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 4001 మంది శాసనసభ్యులపై ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ( ఏడీఆర్) ఇటీవల ఒక అధ్యయనం నిర్వహించింది. వారిలో క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నవారు. 44 శాతం వరకు ఉన్నారని, 3217 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులని ఏడీఆర్ తేల్చింది. గత ఎన్నికల సందర్భంగా ఆయా శాసన సభ్యులు సమర్పించిన ప్రమాణపత్రాలను పరిశీలిస్తే తేటతెల్లమైన అంశాలివి. కుటుంబ సభ్యుల పేరిట ఉండేవి, అధికారిక దస్త్రాల్లో కనపడని ఆస్తి పాస్తులనూ కలిపితే ఘనత వహించిన మన నేతల సంపద ఎంతో ఊహించడమూ కష్టమే. ఈ రోజు దేశాన్ని దోపిడీ శక్తులు పాలిస్తున్నాయి. పేదల పొట్టలు కొట్టి కుబేరులు అవుతున్నారని ఈ వివరాలు మనకు తెలుపుతున్నాయి. నిజానికి ఇప్పుడు ఎం.పి.లు, ఎమ్మెల్యేలు ఇసుక, గ్రానైటు, ప్రకృతి వనరులన్ని అమ్ముకుంటూ కుబేరులు అవుతున్నారు. ఎంత ధనం సంపాదిస్తున్నారు అంటే ఈ రోజు భారత ప్రభుత్వం ఎం.పి.ల ధనార్జన గురించి గాని సి.బి.ఐ. ఎన్‌క్వైరి వేయగలిగితే భారతదేశంలో ఉన్న పేదరికాన్ని పూర్తిగా తుడిచివేయవచ్చు. ఈ శాసనసభ్యులు, పార్లమెంటు మెంబర్లే పబ్బులు, క్లబ్బులు నడుపుతున్నారు. మద్యం వ్యాపారం నడుపుతున్నారు. గంజాయి తోటలు పెంచుతున్నారు. పెద్ద పెద్ద అదానీల వంటి వారి కంపెనీలకు ప్రధాన మంత్రులే దాసోహమవుతున్నారు స్వయాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, అదానీ గ్రూప్ కంపెనీల్లోకి మారిషస్ సంస్థల ద్వారా వచ్చిన రూ. వేల కోట్ల డబ్బు అదానీ కుటుంబ సభ్యుల రహస్య పెట్టుబడులేనంటూ విదేశీ పత్రికల్లో కథనాలు వెలువడడంతో ఆయన బహిరంగ ప్రకటన చేశాడు. అంటే అదానీని ప్రభుత్వం రక్షిస్తుంది. బి.జె.పి. పార్టీకి ఫండింగ్ కూడా అదానీ గ్రూప్‌లే చేస్తున్నాయి. అదానీ గ్రూప్‌లు భారతదేశంలో ఉన్న నేషనల్ ప్రాజెక్టులు అన్నింటిని స్వంతం చేసుకుంటుంది. టెలికం సంస్థ చాలా ప్రసిద్ధమైన సంస్థ. దానిలో ఎంతో మంది ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులు పనిచేశారు. దాన్ని మూసివేయడం వల్ల ఎంతో మంది బడుగు వర్గాల ఉద్యోగులు రోడ్డునపడ్డారు. భారతదేశానికి ప్రతిష్టాకరమైన రైల్వేలు, రైల్వే స్టేషన్‌లు, వాటి ఆస్తులు కార్పోరేట్ పరం అవుతున్నాయి. వేల ఎకరాల ప్రభుత్వ భూములు కార్పోరేట్ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారాదత్తం చేస్తూ, ప్రజలకు సెంటు భూమి కూడా ఇవ్వడం లేదు. భూమి పంపకం మీద అంబేద్కర్ రాజ్యాంగంలోనే అనేక ఆదేశాలు ఇచ్చారు. కానీ ఒక్కటి పాటించడం లేదు. నిజానికి అంబేద్కర్ భూ సంస్కరణ, సాగు పద్ధతి, పారిశ్రామికీకరణలపై వివిధ సందర్భాల్లో అంబేద్కర్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా భూమిలేని లేదా సన్నకారు రైతులుగా బతుకులీడుస్తున్న అంటరాని ప్రజలను ఎలా పునరుద్ధరించాలనేది ఆయన ఆలోచనా విధానం వెనకనున్న ఉద్దేశం. ఆ అభిప్రాయాలు ఆయనలోని అభివృద్ధికర స్వభావానికి అద్దం పడుతాయి. కాలం చెల్లిన వ్యవసాయ పద్ధతులు క్రమంగా క్షీణిస్తున్నాయి. వాటికి ప్రత్యామ్నాయంగా ఉమ్మడి లేదా సమిష్టి వ్యవసాయ పద్ధతులను తీసుకురావాలని ఆయన ప్రధాన ఆకాంక్ష. వ్యవసాయాన్ని ఆధునీకరించినా, సంస్కరించినా వ్యవసాయ శ్రామికుల సమస్య పరిష్కారం కాదు. పారిశ్రామికీకరణ మాత్రమే వారి బతుకులు బాగుపడేందుకు దోహదం చేస్తుంది. అయితే అదనపు జనాభా ఉన్న దేశాల్లో పారిశ్రామీకీకరణ ఒక్కదాని వల్లనే ప్రయోజనం ఉండదు. వ్యవసాయం నుంచి పరిశ్రమలు విడిపోవడం జాతీయ ఆర్థిక వ్యవస్థకు హానికరం. వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగ్ పరిశ్రమలను సంఘటితం చేయడం వల్ల రైతాంగ సమస్యలకు ఒక పరిష్కారం లభిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ పారిశ్రామికీకరణ, దానికితోడు వ్యవసాయ సంస్కరణలు శ్రామిక జనాభాను పునర్నియుక్తి చేసేందుకు వీలుంటుందనేది స్పష్టం. అందువల్ల నిరుద్యోగం నుంచికొంత ఉపశమనం లభిస్తుంది అని ఆయన అన్నారు. డా॥బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన సోవియట్ పద్ధతిలోని పారిశ్రామిక వ్యవసాయ విధానం గానీ అనుసరించి ఉన్నట్లయితే, ఇప్పటికే దళిత గ్రామం బ్రతికి ఉండేది. గ్రామ పెత్తందార్ల చేతిలో నుండి విముక్తి ఉండేది. అంబేద్కర్ ఈ కులాధిపత్య గ్రామాన్ని నిరాకరించాడు. ఎందుకంటే గ్రామం మనస్మృతి పునాదుల మీద కట్టించాడు. బ్రాహ్మణ పౌరోహిత్యం, కుల పెత్తందార్ల ఆధిపత్యం, వైశ్యుల వడ్డీ వ్యాపారం, శూద్రుల అర్థ బానిసత్వం, అస్పృశ్యుల కట్టు బానిసత్వమే భారతదేశ గ్రామం. ఈ విషయాన్ని దూబే కూడా చెప్పారు. ఒకసారి అంబేద్కర్ భారతదేశ గ్రామానికి హృదయం లేదు అన్నారు. కళ్ళు, చెవులు, నోరు లేని మూగది అన్నారు. అందుకే అస్పృశ్యుల, బహుజనుల, దళితులు మూగ వేదన నేను వింటున్నాను అన్నాడు. ఈ పాలకవర్గం బ్రాహ్మణవాద, కార్పోరేట్, సామ్రాజ్యవాదం కబంధ హస్తాల్లో కట్టుబానిసగా ఉంది, అని ఈనాటికే మనకి అర్థం అవుతుంది. భారతదేశంలో అంబేద్కర్ చెప్పినట్లు వ్యవసాయ సంస్కృతి నిర్మాతలు దళితులు. వారికి సాగునేల ఇవ్వడానికి నెహ్రూ, ఇందిరాగాంధీ, పి.వి.నరసింహరావు, వాజ్‌పేయి, మోడీ దళితులకు భూములు ఇవ్వడానికి నిరాకరించారు. బ్రాహ్మణవాద రాజ్యం ఒక పథకం ప్రకారం, భూమి సాగులోకి, భూమి కలిగి ఉండడానికి, భూమికి సంబంధించిన పారిశ్రామిక రంగానికి, భూమికి సంబంధించిన పథకాలకు దళితులను దూరం చేసి దళిత బహుజనులను రాజ్యాధికారం సాధించకుండ చేస్తుంది. ఎందుకంటే రాజ్యం బహుముఖంగా చొచ్చుకుపోతుంది కులము దాని రూపాలను భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థలన్నింటికి విస్తరించేసుకొంది. భారతదేశంలో ఒక జడ్జి, ఒక లాయరు, ఒక మంత్రి, ఒక డాక్టరు, ఒక పోలీస్ ఆఫీసర్ ఎవరయినా వారి అధికారాలను, హోదాలను ప్రక్కకు పెట్టి కుల దృక్పథంతో వారు అంశాలను వీక్షిస్తారనేది అనేక సందర్భాలలో రుజువవుతూ వుంటుంది. ఒక ప్రొఫెసర్ తన దగ్గర చదువుకునే విద్యార్థిని విద్యార్హతను బట్టి గాక కుల దృక్పథాన్ని బట్టి చూస్తున్నారు. భారతదేశాన్ని కులాధిపత్యం నుండి రక్షించాలంటే తప్పక దళితులు, బహుజనులు తమ ఓటు తామే వేసుకుని రాజ్యాధికార దిశగా, జ్ఞానవంతులై, నీతిమంతులై, వ్యక్తిత్వ నిర్మాణ ధక్షులై, మానవతా ధీరులై, రాజ్యాధికారాన్ని సాధించుకునే దిశగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం, సన్నద్ధులై, సమరుత్సాహులై, సముత్తేజులై, సమసమాజ నిర్మాణం కోసం ఈ యుగ ప్రస్థానం చేయాలి. ఇది అంబేద్కర్‌యుగం, దళిత, బహుజనుల, మైనారిటీ, స్త్రీల రాజ్యాధికారమే ఈ యుగ లక్షణం. అదే అంబేద్కర్ మార్గం ఆ మార్గంలో నడుద్దాం....

**డా॥ కత్తి పద్మారావు**

## ఇంకా హస్తినలోనే లోకేష్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21, :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీ వెళ్లి వారం దాటిపోయింది. రెండు, మూడు రోజుల్లో అక్కడ పనులన్నీ చక్కబెట్టుకుని మళ్లీ తిరిగి వస్తారని అనుకున్నారు. కానీ ఆయన తిరిగి రాలేదు. మరో వైపు ఏపీలో లోకేష్‌నూ అరెస్ట్ చేస్తామని వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. లోకేష్ నూ అరెస్ట్ చేస్తే తదుపరి కార్యాచరణను టీడీపీ ఖరారు చేసుకుంది. నారా బ్రాహ్మణిని తెరపైకి తీసుకు వస్తున్నారు. రాజమండ్రిలో క్యాండిల్ ర్యాలీ సందర్భంగా ఆమె మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి. యూత్ ఐకాన్ అవుతారని టీడీపీ నేతలు కూడా గట్టి నమ్మకం పెట్టుకున్నారు. నారా లోకేష్ ఢిల్లీలో పార్టీ అంతర్గ సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాజకీయంగా ఎవరితోనూ చర్చలు జరపడం లేదు. ప్రధాని మోదీ లేదా హోంమంత్రి అమిత్ షాలను కలిసే ప్రయత్నం చేయలేదు. కానీ తమ పార్టీకి మద్దతు తెలుపుతున్న వారికి మాత్రం సమయం ఇస్తున్నారు. బీజేడీ, శివసేన, హర్యానా డిప్యూటీ సీఎం వంటి వారు వచ్చి లోకేష్‌కు సంఘీభావం చెబుతున్నారు. ఢిల్లీ వెళ్లిన మొదటి రెండు రోజులు జాతీయ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. అయితే లోకేష్ న్యాయపరమైన అంశాల్లో చురుగ్గా ఉన్నారని అంటున్నారు. వ్యక్తిగత పనులపై విదేశాల్లో ఉన్న ప్రముఖ లాయర్ హరీష్ సాల్వేను చంద్రబాబు కేసులో వాదించేందుకు ఆయన ఒప్పించారని చెబుతున్నారు. చంద్రబాబును సుదీర్ఘంగా జైల్లో ఉంచే కుట్రను ప్రణాళిక ప్రకారం చేస్తున్నారని లోకేష్ భావిస్తున్నారు. ఈ అంశంపై స్పష్టత ఉండటంతో న్యాయపరంగా పూర్తి స్థాయిలో ఎదుర్కొనేందుకు ఢిల్లీ కేంద్రంగా ఆయన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని అంటున్నరు. ఇప్పటికే క్వాష్ పిటిషన్ విచారణలో ఉంది. ఆ పిటిషన్ పై హైకోర్టులో ఆశించిన తీర్పు రాకపోతే వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు ఢిల్లీలో ఉండి ఏర్పాట్లు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై విచారణ పూర్తయింది. క్వాష్ పిటిషన్ పై వ్యతిరేక తీర్పు వస్తే.. ఏసీబీ కోర్టులో కూడా బెయిల్ పై అనుకూల తీర్పు వస్తుందని టీడీపీ నేతలు అనుకోవడం లేదు. అందుకే.. వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు ..అన్ని ఏర్పాట్లు చేసుకున్నారని అంటున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని .. ప్రజాస్వామ్య వ్యవస్థలోనే అత్యంత దారుణమైన సంస్కృతి తీసుకు వచ్చారని ఇలాంటి ప్రమాదక పరిస్థితులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తాయని లోకేష్ ఢిల్లీలో రాజకీయ పార్టీలన్నింటికీ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీలో సీఎం జగన్ అధికారం చేపట్టినప్పటి నుండి ఉన్న పరిస్థితులు... ఇతర అంశాలపై వివరిస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పు చేసిందని నిరూపించేలా న్యాయప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని అనుకుంటున్నారు. ఆ తర్వాతే ఢిల్లీ నుంచి రావాలని అనుకుంటున్నారు. ఆ తర్వాత లోకేష్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# కీలకంగా రెడ్డి అప్పలనాయుడు భవిష్యత్తు..?



ఏలూరు, సెప్టెంబర్ 21, :ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంనుంచి విపక్ష అభ్యర్థిగా పోటీలో ఉండబోతోంది ఎవరు? పొత్తు ప్రకటన రాగానే టీడీపీ, జనసేన పార్టీల్లో ఇదే చర్చ జరుగుతోంది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి మరణం తరువాత ఆయన సోదరుడు చంటి ఇంచార్జి బాధ్యతలతో రాజకీయ వారసుడిగా చెలామణి అవుతున్నారు. అయితే టీడీపీతో జనసేన పొత్తు ఖరారుకావటంతో ఏలూరులో ఈసారి జనసేన నేత రెడ్డి అప్పలనాయుడు కీలకంగా మారారు. తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన అప్పలనాయుడు అనూహ్యంగా రాజకీయాల్లోకొచ్చి ఇప్పుడు నియోజకవర్గంలో సమీకరణాల్ని ప్రభావితం చేయగలుగుతున్నారు. నిమ్మకాయల మార్కెట్ యార్డులో ముఠా కూలీగా ప్రారంభమైంది అప్పలనాయుడు జీవితం. ఎంపీటీసీగా గెలిచి తర్వాత వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆయన భార్య ఏలూరు ఎంపీపీగా పని చేశారు. అయితే టీడీపీ నేతలతో విభేదాలు రావటంతో చివరికి పార్టీవీడి జనసేన గూటికి చేరారు. టీడీపీలో ఉన్నప్పుడు ఏలూరు మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జితో అప్పలనాయుడుకు అంతర్గత విభేదాలు మొదలయ్యాయి. ఒకవైపు బుజ్జి, మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి విరోధిలా మారారు అప్పలనాయుడు. చింతమనేని హత్యకు కుట్ర పన్నారన్న ఆరోపణలతో అరెస్టయ్యేదాకా వెళ్లింది వర్గపోరు. అప్పలనాయుడు అరెస్ట్‌ని అప్పట్లో కార్మికసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆ తర్వాత టీడీపీలో ఇమడలేకపోయిన అప్పలనాయుడు జనసేన కండువా కప్పుకున్నారు. 2019లో జనసేన నుంచి పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి బడేటి బుజ్జి ఓటమికి అప్పలనాయుడు కారణమయ్యారన్న చర్చ జరిగింది. వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల నాని స్వల్ప మెజార్టీతో గెలవటానికి త్రిముఖ పోటీ కారణమైంది. ఎన్నికలొచ్చేసరికి సమీకరణాలు మారిపోయాయి. అధికారపార్టీని గద్దె దింపాలని టీడీపీ, జనసేన పట్టుదలతో ఉన్నా ఏలూరు సీటు వదులుకోడానికి విపక్షపార్టీల నేతలిద్దరూ సిద్ధంగా లేరనే ప్రచారం జరుగుతోంది. అధికారపార్టీపై ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాల్సిన టైంలో ఏలూరులో విపక్షనేతలు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. పేకా, బెట్టింగులు, సెటిల్మెంట్లకు కొమ్ము కాస్తారని ఒకరు ప్రచారం చేస్తుంటే.. మరొకరు హమాలీనేతకు అవకాశమిస్తే వ్యాపారవర్గాలు దూరమవుతాయని ప్రచారం చేస్తున్నారు. అయినా కాపులకు కాకుండా ఏలూరు సీటు జనసేనమరొకరికి ఎలా ఇస్తుందంటూ అప్పుడే సామాజిక సమీకరణాలు తెరపైకి తెస్తున్నారు. ఎప్పుడైతే పొత్తు ఖాయమైందో ఏలూరు టికెట్ విషయంలో టీడీపీ, జనసేన రెండూ.. వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. 2019 ఎన్నికల ముందు జనసేనలో చేరి ఏలూరు అభ్యర్థిగా పోటీ చేసి 16 వేల పైచిలుకు ఓట్లు సాధించారు అప్పలనాయుడు. ఈసారి టీడీపీ పొత్తుతో మరోసారి జనసేన నుంచి పోటీచేయాలన్న పట్టుదలతో ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ ఓటమికి జనసేనే ప్రధాన కారణమన్న అభిప్రాయం బలంగా ఉంది. ప్రస్తుతం ఇక్కడ పవన్‌కల్యాణ్ పార్టీ ప్రభావం ఎక్కువగానే ఉంది. మొన్నటిదాకా జనసేన, టీడీపీ విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చాయి. ప్రస్తుతం పొత్తుతో ఏలూరు విపక్షనేతలకు కొత్త చిక్కు వచ్చి పడింది. ఏలూరు సీటును ఎలాగైనా దక్కించుకోవాలన్న పట్టుదలతో ఉంది టీడీపీ. మరోపక్క జనసేన కూడా ఎట్టిపరిస్థితుల్లో ఏలూరు వదులుకునేందుకు సిద్ధంగా లేమన్న సంకేతాలిస్తోంది. ఏలూరులో రాజకీయ సమీకరణాలను బట్టి వైసీపీ కూడా బడేటి బుజ్జి సతీమణికి టికెట్ ఇస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తోందట. బుజ్జి సతీమణి అయితే సింపథీ కలిసొస్తుందన్నది అధికార పార్టీనేతల ఆలోచనంటున్నారు. ఇదే సమయంలో టీడీపీ టికెట్ అయినా దక్కించుకునేందుకు మాజీ మంత్రి కొట్టు వియ్యంకుడి కుటుంబం ప్రయత్నిస్తోందన్న చర్చ జరుగుతోంది. రెండు పార్టీల్లో ముఖ్యనేతలున్నా కొందరు ఆశావహులు ఓ రాయేసి చూద్దామనుకుంటున్నారు. కాపు నేతల మద్దతుతో కొత్త పేర్లు తెరపైకొస్తుండటంతో ఏలూరు రాజకీయం కొత్త మలుపు తిరుగుతోంది. తనకు వ్యతిరేకంగా కీలక సామాజికవర్గం ప్రచారంతో రెడ్డి అప్పలనాయుడు అలర్టయ్యారట. వ్యాపార వర్గాలతో సంప్రదింపులు జరుపుతూ.. జనసేన పోటీకి లైన్‌క్లియర్ చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారాయన. దీంతో ఒకప్పటి హమాలీ సెంట్రిక్‌గా హాట్‌హాట్‌గా ఉంది ఏలూరు రాజకీయం.

# ఇక 58 మంది మహిళా... ఎమ్మెల్యేలు... 8 మంది ఎంపీలు

విజయవాడ, సెప్టెంబర్ 21, :మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టంగా మారి అమల్లోకి రావడంతో...రాజకీయ ముఖ చిత్రం పూర్తిగా మారిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. 33 శాతం రిజర్వేషన్ అమలైతే ఇప్పటికే ఉన్న నేతల వారసులకు తోడు కొత్తవాళ్ళు కూడా పొలిటికల్ స్క్రీన్ మీద కనిపించి సత్తా చాటుకునే అవకాశం ఉంది. ఎందుకంటే.. ఆ స్థాయిలో రాజకీయ వారసులు నిలదొక్కుకోలేరన్నది రాజకీయ విశ్లేషకుల మాట. ఒక్క ఆంధ్రప్రదేశ్‌నే తీసుకుంటే.. మొత్తం 175 మంది ఎమ్మెల్యేలకు గాను.. ప్రస్తుతం ఉన్న మహిళా శాసనసభ్యుల సంఖ్య కేవలం15. అంటే రాష్ట్ర అసెంబ్లీలో మహిళల ప్రాతినిధ్యం 10 శాతం లోపేనన్నమాట. వీరిలో 14 మంది వైసీపీ తరుపున, టీడీపీ నుంచి ఆదిరెడ్డి భవానీ ఒక్కరే ఉన్నారు. 33 శాతం రిజర్వేషన్ ప్రకారం చూసుకుంటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా.. 58 మంది మహిళలకు టిక్కెట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. అంటే.. పార్టీ ఏదైనా సరే.. 58 మంది మహిళా ఎమ్మెల్యేలు ఖచ్చితంగా అసెంబ్లీలో కొలువుదీరతారన్న మాట. అందుకే అధికార, ప్రతిపక్షాల్లోని ముఖ్యనేతలు అప్పుడే లెక్కలు కట్టడం మొదలెట్టేశారట. ఇప్పటికే కొంత మంది వారసురాళ్లు రాజకీయంగా క్రియాశీలంగా ఉన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా కుమార్తె ఫాతిమా గ్రౌండ్ లో యాక్టివ్ గా తిరుగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆమెకే టిక్కెట్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారట ముస్తఫా. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కుమార్తె అనురాధ కూడా ఇప్పటికే రాజకీయ ఆరంగేట్రం చేశారు. కె.కోటపాడు జడ్పీటీసీగా కొనసాగుతున్నారు. విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి కూడా తన కుమార్తె శ్రావణిని తెర మీదకు తీసుకొచ్చారు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ కుమార్తె ఈసారి రేపల్లె నియోజకవర్గం నుంచి బరిలో దిగవచ్చంటున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్రా రెడ్డి కాళహస్తి రాజకీయాల్లో ఇప్పటికే క్రియాశీలకంగా ఉన్నారు. 2024 బ్యాలెట్ పోరులో ఈమె కూడా బరిలో నిలబడే అవకాశం ఉంది. కొన్ని చోట్ల భర్తలు సైడైపోయి ఈసారి భార్యల్ని బరిలో దింపే ప్రయత్నంలో ఉన్నట్టు తెలిసింది. మంత్రి సీదిరి అప్పలరాజు భార్య శ్రీదేవి భర్తతో పోటీ పడుతూ స్థానికంగా రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను తప్పుకుని భార్యకు టికెట్ ఇప్పించే ప్రయత్నాల్లో సీదిరి ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ భార్య పద్మ ప్రియ వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రీకాకుళం జిల్లా పార్టీ బాధ్యతలు కూడా చూశారు. ఇలా వారసులతో పాటు చాలా మంది ఔత్సాహిక మహిళలకు కొత్తగా అవకాశం దొరక వచ్చంటున్నారు. ఇప్పటికిప్పుడు అంటే? అన్ని పార్టీలు దీటైన మహిళా అభ్యర్థులను వెదుక్కోవడానికి సతమతం అవ్వాల్సి వచ్చేది. వచ్చే ఎన్నికల్ని వదిలేసి 2029 నాటికి మహిళా రిజర్వేషన్స్‌ని అమలు చేయాలన్న నిర్ణయం అన్ని పార్టీలకు పెద్ద ఊరటే. అప్పటికి కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకోవడానికి అవకాశం దక్కిందంటున్నారు పరిశీలకులు. ఇక తెలుగుదేశం పార్టీ తరపున ప్రస్తుతం రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ మధ్య పార్టీ మారిన ఉండవల్లి శ్రీదేవి కూడా ప్రస్తుతం టీడీపీ క్యాంప్‌లో ఉన్నారు. ఇక మిగిలిన నేతల విషయానికొస్తే.. మాజీ మంత్రులు పీతల సుజాత, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు వంగలపూడి అనిత, కోళ్ల లలిత కుమారి, ప్రతిభా భారతి వంటి వారు చెప్పుకోదగ్గ స్థాయిలో మహిళా నేతలుగా కన్పిస్తున్నారు. అలాగే ఇటీవల కడప ఇన్చార్జ్‌గా ఆర్ శ్రీనివాసులు రెడ్డి భార్య మాధవి రెడ్డిని నియమించింది పార్టీ. తుని నుంచి యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్య పేరు దాదాపు ఖరారైనట్టేనంటున్నారు. పలాస నుంచి గౌతు శిరీష, ఆళ్లగడ్డ నుంచి భూమా అఖిలప్రియ, ఆలూరులో కోట్ల సుజాతమ్మ, సాలూరు నుంచి గుమ్మడి సంధ్యారాణి, నందిగామలో తంగిరాల సౌమ్య బరిలోకి దిగే సూచనలు కన్పిస్తున్నాయి. విజయనగరం నుంచి మీసాల గీత, అనంతపురం జిల్లా సింగనమల నుంచి బండారు శ్రావణి, పెనుకొండ నుంచి సవిత కూడా రేసులో ఉన్నారు. ఇక రాజాం నుంచి ప్రతిభా భారతి కుమార్తె కావలి గ్రీష్మ టిక్కెట్ ఆశిస్తున్నారు. అలాగే లోక్‌సభ స్థానాల విషయానికొస్తే.. తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి పనబాక లక్ష్మి మినహా ఇంకెవరు రేసులో లేరు. ఇలా అతి కొద్దిమంది మహిళా నేతలు మాత్రమే టీడీపీ నుంచి యాక్టివ్‌గా ఉన్నా రిజర్వేషన్ అమల్లోకి వస్తే? టీడీపీ కూడా మొత్తం 58 మంది ఎమ్మెల్యే, 8 మంది ఎంపీ అభ్యర్థుల్ని తయారు చేసుకోవాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో తెర చాటున ఉన్న ముఖ్య నేతల వారసులతో పాటు కొత్త వాళ్ళకు కూడా పార్టీ తరపున అవకాశం రావచ్చంటున్నారు. రెండు పార్టీల్లోనూ? తప్పనిసరైతే? సీనియర్ నేతలు కూడా వేరే వాళ్ళకు సీటు దక్కడం ఇష్టం లేక తమ కుటుంబాల్లోని మహిళలనే తెరమీదికి తెచ్చే అవకాశం ఉందంటున్నారు పరిశీలకులు. ఇప్పటికే రాజకీయాల్లో ఉన్నవాళ్ళు కాకుండా? అడపాదడపా ముందుకు వస్తూ?. ఎన్నికల టైంలో తమవారి తరపున తిరుగుతూ ప్రచారం చేస్తున్న మహిళలు సైతం ఫుల్‌టైం పొలిటీషియన్స్‌గా మారిపోయే ఛాన్స్ ఉంది. మొత్తంగా చూస్తే? పార్టీ ఏదైనా సరే? ఇన్నాళ్ళు కష్టపడ్డాం, కానీ? పురుషాధిపత్య రంగంలో మమ్మల్ని తొక్కేస్తున్నారని బాధపడే మహిళా నాయకులకు ఈ రిజర్వేషన్ గోల్డెన్ ఆపర్ట్యూనిటీ అన్న మాట మాత్రం వినిపిస్తోంది.

# బ్రహ్మణితో టీడీపీ ప్లాన్ బీ



రాజమండ్రి, సెప్టెంబర్ 21, :చంద్రబాబునాయుడు అరెస్టుతో ఆగిన యువగళం పాదయాత్ర ను నారా బ్రాహ్మణి కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. ఈ అంశంపై నారా లోకేష్ పార్టీ నేతలకు సంకేతం ఇచ్చారు. అవసరం అయితే నారా బ్రహ్మణి పాదయాత్ర కొనసాగిస్తారని చెప్పినట్లుగా సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. చంద్రబాబు నే కాదు... లోకేశ్‌నూ జైలుకు పంపిస్తామని వైసీపీ నేతల తరచూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సీఐడీ చీఫ్ సంజయ్ కూడా అదే చెబుతున్నారు. నారా లోకేష్ పై కూడా విచారణ చేస్తున్నామని ఆయనూ అరెస్టు చేస్తామన్నట్లుగా వ్యాఖ్యానిస్తున్నరు. అదే సమయంలో చంద్రబాబుపై వరుసగా గతంలో పెట్టిన కేసుల్లో పీటీ వారెంట్లు దాఖలు చేస్తున్నారు. ఎన్నికల దాకా రిమాండులోనే ఉంచాలనే వ్యూహం రచిస్తున్నట్లు టీడీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. అధినేత, ఆయన కుమారుడు ఇద్దరూ అరెస్టయితే ఎన్నికల సమయంలో ఏం చేయాలన్న దానిపై తెలుగుదేశం పార్టీ 'ప్లాన్–బీ' సిద్ధం చేసుకుంది. బ్రాహ్మణి రంగంలోకి దిగి పార్టీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బహుశా వచ్చే వారంలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. చంద్రబాబు రిమాండ్ ప్రక్రియను.. పొడిగించి.. నారా లోకేష్ ను అరెస్టు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా టీడీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై కోర్టు నిర్ణయం ఎలా ఉన్నప్పటికీ, రకరకాల కేసులను తెరపైకి తెచ్చి వీలైనన్ని రోజులు ఆయనను జైలులో ఉంచాలన్నదే వైసీపీ పెద్దల వ్యూహం.అంటున్నారు. ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్‌తో లోకేశ్‌కు ఎలాంటి సంబంధంలేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబుతోపాటు లోకేశ్‌నూ అరెస్టు చేసి... దీర్ఘకాలం రిమాండులో ఉంచాలన్న వ్యూహాన్ని వైసీపీ అమలు చేస్తే దానిని దీటుగా ఎదుర్కొనేందుకు టీడీపీ 'ప్లాన్–బీ' సిద్ధం చేసుకుంది. నారా బ్రాహ్మణి సారథ్యంలో ముందుకు వెళ్లాలని ఒక నిర్ణయానికి వచ్చింది. ఇప్పటిదాకా చంద్రబాబు కుటుంబంలో మహిళలెవరూ రాజకీయాల గురించి మాట్లాడలేదు. భువనేశ్వరి, బ్రాహ్మణి హెరిటేజ్ కంపెనీ వ్యవహారాలు, ఎన్టీఆర్ ట్రస్టు కార్యక్రమాల గురించి మాత్రమే మీడియాతో మాట్లాడారు. భువనేశ్వరి మీద అప్పట్లో వికృతమైన ప్రచారం జరిగినప్పుడు కూడా సంయమనంతో ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడమే తప్ప అంతకుమించి ఎక్కువగా స్పందించలేదు. చంద్రబాబు అరెస్టు తర్వాతే భువనేశ్వరి మీడియా ముందుకు వచ్చారు. భువనేశ్వరి, బ్రాహ్మణి ఇద్దరూ నిరసన ర్యాలీల్లో కూడా పాల్గొన్నారు. రాజమండ్రిలో బ్రాహ్మణి మాట్లాడిన తీరు చూసిన తర్వాత... ఆమె సామర్థ్యంపై పార్టీ శ్రేణులకూ నమ్మకం ఏర్పడిందని చెబుతున్నారు. చంద్రబాబు, లోకేశ్‌లిద్దరినీ ఒకే సమయంలో అరెస్టు చేసిన పక్షంలో బ్రాహ్మణి పార్టీ బాధ్యతలు స్వీకరిస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. లోకేష్ ఆపేసిన దగ్గర్నుంచి పాదయాత్ర నిర్వహించే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాల్లో ప్రాచరం జరుగుతోంది.

# నాలుగు గోడల మధ్య బాబు ఏం చేస్తారు..?

రాజమండ్రి, సెప్టెంబర్ 21, :టీడీపీ అధినేత చంద్రబాబు.. తన లైఫ్‌లో తొలిసారి జైలు జీవితాన్ని గడుపుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్ట్ 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఇందులో 11 రోజులు గడిచిపోయాయి. ఇవాళ 12వ రోజు. ప్రజా జీవితంలో ఎప్పుడూ బిజీబిజీగా ఉండే చంద్రబాబు.. ఒంటరిగా జైల్లో ఏం చేస్తున్నారు..? రోజంతా ఎలా గడుపుతున్నారు..? ముభావంగా ఉంటున్నారా? కోపంగా ఉంటున్నారా? నాలుగు గోడల మధ్య ఏం చేస్తున్నారన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

ఉదయం 5గంటలకు వేకప్

ఉ.5.30గం.లకు వాకింగ్

ఉ.6 గం.లకు మెడిటేషన్

ఉ.6.30గం.లకు పేపర్ రీడింగ్

ఉ.7గం.లకు టిఫిన్‌గా ఫ్రూట్ సలాడ్

అల్పాహారం తర్వాత బ్లాక్ కాఫీ

తెల్లారుజామున ఐదు గంటలకు నిద్రలేస్తున్న చంద్రబాబు.. ఆ తర్వాత వాకింగ్ చేస్తున్నారు. ఆపై మెడిటేషన్‌తో పాటు పేపర్లు తిరగేస్తున్నారు. ఉదయం ఉప్మాను అల్పాహారంగా తీసుకుంటూ బ్లాక్ టీ తాగుతున్నారు. అప్పుడప్పుడు వేడినీళ్లు తీసుకుంటున్నారు. మధ్యాహ్నం లంచ్‌కి 100 గ్రాముల బ్రౌన్ రైస్‌లో ఓ వెజ్ కర్రీ తీసుకుంటున్నారు. సాయంత్రం స్నాక్స్ కింద ఫ్రూట్ సలాడ్ లేదంటే పుల్కాలో పన్నీర్ కర్రీ, మజ్జిగతో పాటు హాట్ వాటర్ తీసుకుంటున్నారు. రాత్రి 9గంటలకు నిద్రకు ఉపక్రమిస్తున్నారు చంద్రబాబు. చంద్రబాబు ప్రస్తుతం స్నేహ బ్లాక్‌లో ఉన్నారు. ఆయనను చాలా ప్రత్యేకంగా చూస్తున్నారు జైలు అధికారులు. అంతేకాదూ.. ప్రత్యేక వసతులు కూడా కల్పిస్తున్నారు. స్పెషల్ బాత్ రూమ్‌తో పాటు స్నానం చేసేందుకు రెండు పూటలా వేడినీళు అందిస్తున్నారు. చంద్రబాబు కోరుకున్నప్పుడల్లా టీవీతో పాటు న్యూస్ పేపర్లు అందిస్తున్నారు. వారంలో రెండు సార్లు ములాఖత్ అవకాశం కల్పిస్తున్నారు. దీనికి తోడు ఎమర్జెన్సీ అయితే మూడోసారి కూడా ములాఖత్ కి ఛాన్స్ ఇస్తామంటున్నారు జైలు అధికారులు. మరోవైపు మూడు సార్లు ఫోన్‌లో మాట్లాడే సౌకర్యం ఇస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబు వెంట ఓ సహాయకుడితో పాటు ఐదుగురు సిబ్బందిని అనుమతించారు. స్నేహ బ్లాక్‌లో ప్రత్యేక భద్రత మధ్య ఉన్నారు చంద్రబాబు. ప్రత్యేక వసతులు సరే.. కానీ చంద్రబాబు జైల్లో ఎలా ఉంటున్నారు? రాజకీయంగా ప్రత్యర్థులపై విమర్శలు.. ప్రజల్లోకి వెళ్తూ ప్రసంగాలు.. ఇలా రోజంతా బిజీ షెడ్యూల్ ఉండేది. కానీ ఇప్పుడు రోజంతా యోగా, మెడిటేషన్‌తో కాలక్షేపం చేస్తున్నారు. అప్పుడప్పుడు ఖైదీలతో మాట్లాడుతున్నారని.. వారి గురించి ఆరాతీస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు చంద్రబాబును 5 రోజుల కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. తీర్పును వాయిదా వేస్తున్నట్టు విజయవాడ ఏసీబీ కోర్టు తెలిపింది.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న దారపనేని



కనిగిరి : (ప్రజాపాలన ప్రతినిధి)విజయవాడ శ్రీనగర్ కాలనీ రెండవ లైన్లో గణేష్ ఉత్సవ కమిటీ వారు గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గురువారము కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ వారు దారపనేని ని దుశాలవతో ఘనంగా సన్మానించారు. నూతంగి నరసింహారావు, నూతంగి లక్ష్మీనారాయణ, దేవరపు మాల్యాద్రి, గుర్రం రామసుబ్బారావు, గడ్డం శ్రీనివాసరావు, కంచర్ల కొండలరావు, సింగి వెంకటేశ్వరరావు, కోట నారాయణ, జంపాల శ్రీనివాసరావు ఉత్సవ కమిటీ సభ్యులుగా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## చౌళూరు మధుమతి రెడ్డిని సత్కరించిన గ్రామ మహిళలు



హిందూపురం :(ప్రజాపాలన ప్రతినిధి)స్థానిక మండల పరిధిలోని చౌళూరు గ్రామంలో గౌరీ గణేష్ పండుగ సందర్భంగా జరిగిన విఘ్నేశ్వర ఉత్సవాల్లో చౌలూరు మధుమతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసిన మధుమతి రెడ్డిని గ్రామ మహిళలు ఘనంగా సత్కరించారు.గ్రామ యువత అద్వర్యంలో వెలకట్టలేని అభిమానంతో గౌరీ పండుగ సందర్భంగా ఒడిబియ్యంను ఆమెకు అందించారు.అనంతరం వినాయకుడిని దర్శించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయితీ మహిళలు మాట్లాడుతూ మా గ్రామాల అభివృద్ధికీ కృషి చేస్తున్న ఆమెను గ్రామ ఆడ పడుచుగా భావించి సత్కరించడం మా ధర్మం అన్నారు. భవిష్యత్ లో ఆమెకు మంచి పదవులు చేకూరాలని కోరుతూ వినాయకునికి పూజలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ నంజప్ప,తలారి నరసింహప్ప, లింగప్ప, సడ్లపల్లి బాబు రెడ్డి,వీరంపల్లి సుధాకర్ రెడ్డి, వినాయక సేవాసమితి అధ్యక్షుడు మధు సూధన్ స్వామి, ఉపాధ్యక్షుడు యోగేష్,పవన్,బాలు, చంద్ర శేఖర్, సురేష్,ఉపేంద్ర, గోవింద, మంజు, గంగాధరప్ప,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ ఆయా పోస్టులకు ఇంటర్వ్యూ లు పూర్తి: చిట్వేలి సిడిపిఓ రాజేశ్వరి



అన్నమయ్య జిల్లా :(ప్రజాపాలన ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ పరిధిలో రాజంపేట, చిట్వేలి, రైల్వే కోడూరు,సుండుపల్లి ప్రాజెక్టుల పరిధిలో గల ఐసిడిఎస్ లోని అంగన్వాడి టీచర్లకు, హెల్పర్లకు గురువారం రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని చిట్వేల్ సిడిపిఓ రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలియజేశారు చిట్వేలి ప్రాజెక్టు పరిధిలోని వైయస్సార్ ఎస్ టి కాలనీ, కట్టావారిపల్లి, ఓబిలి హెచ్ డబ్ల్యు, గ్రామాల హెల్పర్ పోస్ట్ లకు గాను ఐదు మంది అభ్యర్థులు హాజరైనట్టు ఆమె తెలిపారు. ఆర్డీవో రామకృష్ణారెడ్డి సమక్షంలో ఇంటర్వ్యూలు పూర్తయ్యాయి విధి నిర్వహణలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు అంకితభావంతో పనిచేయాలని ఆర్డిఓ అభ్యర్థులకు సూచించారు. ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను తదుపరి తెలియజేస్తామని చిట్వేలి సిడిపిఓ రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలియజేశారు.



**పార్లమెంటులో టీడీపీ ఎంపీ కేశినేని నానికి ఎదురువడి చంద్రబాబు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న నితిన్ గడ్కరి.చంద్రబాబుపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ధీమా - చంద్రబాబు మచ్చలేని ప్రజాసేవకుడు, చంద్రబాబు గొప్పనేత, ఎటువంటి తప్పు చేసే వ్యక్తికాదు. చంద్రబాబు గొప్పతనం ప్రపంచ ప్రజలందరికీ తెలుసు, భగవంతుని ఆశీస్సులతో ఆయనకు అన్ని విఘ్నాలు తొలగిపోతాయి - కడిగిన ముత్యంలాగా బయటకు వస్తాడన్న నమ్మకం నాకుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విశ్వాసం వ్యక్తం చేశారు.**

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కరెంటు,చార్జీలు స్మార్ట్ మీటర్లు, కరెంటు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి: కొట్టు రమణారావు




ఎన్టీఆర్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పెంచిన కరెంటు,చార్జీలు స్మార్ట్ మీటర్లు, కరెంటు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని,, డిమాండ్ చేస్తూ సిపిఐ 53వ డివిజన్ ఆధ్వర్యంలో కరెంటు సబ్స్టేషన్ వద్ద ధర్నా జరిగింది సిపిఐ నగర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి కను సంచుల్లో నడుస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుగుణంగా నడుస్తున్నాడు కరెంటు బారాలు మోపుతున్నాడు అన్నారు రానున్న కాలంలో,, తగురీతుల ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు తగ్గించకపోతే నాడు చంద్రబాబు నాయుడుకు . పట్టిన గతే వైసిపి. ప్రభుత్వానికి పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం 37 డివిజన్ కార్యదర్శి రాజాకుల శ్రీనివాసరావు సీనియర్ నాయకులు పొట్లూరు చిన్న అప్పారావు బి సత్యనారాయణ కొట్టు విజయలక్ష్మి మహిళా సమైక్య కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మి. నగర యువజన సమైక్య నాయకులు లంకె సాయి బి శివకుమార్. తదితర ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిపిఎస్ వద్దు, ఓపియస్ అమలు చేయాలి: ఆపస్



(ప్రజాపాలన ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని మార్పు చేస్తూ గ్యారెంటెడ్ పెన్షన్ పథకం (జీపీఎస్) అమలుకు క్యాబినెట్ ఆమోదించడాన్ని పునరాలోచించి ఒపియస్ అమలుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యస్ బాలాజీలు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రతిపక్ష హోదాలో వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటన చేసి, మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దును చేర్చడం జరిగింది మరి ఇప్పుడు ఓపిఎస్ అమలు చేయకుండా జిపిఎస్ అనే పేరుతో దాదాపుగా లక్ష యాభై వేల మంది ఉద్యోగస్తులకు జిపిఎస్ అమలు చేయాలని నిర్ణయించడం చాలా బాధాకరం అన్నారు. ఎలాంటి హామీ ఇవ్వకుండా దాదాపుగా ప్రస్తుతం 6 రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారు అని గుర్తు చేశారు ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతో జిపిఎస్ అనే విధానాన్ని కాకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి ఉద్యోగ ఉపాధ్యాయులకు కుటుంబాలకు భద్రత ఇచ్చే విధంగా ప్రభుత్వం అడుగులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఇదే వైఖరి ప్రభుత్వం అవలంబించి జిపిఎస్ అమలు చేస్తే పోరాటాలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సిద్ధంగా ఉందని తెలిపారు.

## ఇంజనీరింగ్ తుదిదశలో 9,120 మందికి సీట్ల కేటాయింపు

**సాంకేతిక విద్యాశాఖ కమీషనర్, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి**



అమరావతి (ప్రజాపాలన ప్రతినిధి):ఇంజనీరింగ్ ప్రవేశాలకు సంబంధించిన ఎపి ఇఎపి సెట్ 2023 తుదిదశ అడ్మిషన్ల ప్రక్రియ తుదిఫలితాలను సాంకేతిక విద్యాశాఖ కమీషనర్, అడ్మిషన్ల కన్వీనర్ చదలవాడ నాగరాణి గురువారం విడుదల చేసారు. చివరి దశలో 50,378 అభ్యర్థులు ఎంపిక ప్రక్రియను వినియోగించుకోగా, వారిలో 9,120 మందికి వివిధ కళాశాలల్లో సీట్లు కేటాయించారు. మొత్తం 254 కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లు 1,21,997 ఉండగా, 94,407 సీట్లను భర్తీ చేసామని నాగరాణి ఈ సందర్భంగా వివరించారు. 26 విశ్వవిద్యాలయ కళాశాలల్లో 7,531 సీట్లకు గాను 5,513 సీట్లు భర్తీ చేసామన్నారు. 222 ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు ఉండగా, అక్కడ 1,10,343 సీట్లు ఉన్నాయని, వీటిలో 85,111 సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. ఆరు ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 4,123 సీట్లు కన్వీనర్ కోటాలో ఉండగా, 3783 భర్తీ అయ్యాయన్నారు. ఎపి ఇఎపి సెట్ 2023లో అర్హత పొందిన అభ్యర్థుల మొత్తం సంఖ్య 1,57,513కాగా, చివరి దశ వరకు నమోదు చేసుకున్న అభ్యర్థులు 1,04,448గా ఉన్నారు. నమోదు చేసుకున్న వారిలో అర్హులైన అభ్యర్థుల సంఖ్య 1,03,856గా ఉంది. ప్రత్యేకించి తుది దశలో నమోదు చేసుకున్న అభ్యర్థులు 1277 మంది ఉన్నారు. ఈ దశలో కళాశాలల మార్పులకు సంబంధించి 20,202 అభ్యర్ధనలు నమోదు కాగా, వాటిని కూడా పరిగణన లోకి తీసుకుని అడ్మిషన్ల ప్రక్రియ ముగించామని చదలవాడ నాగరాణ వివరించారు. ఇప్పటికే మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం అయినందున 25వ తేదీ లోపు విద్యార్ధులు అయా కళాశాలల్లో ప్రవేశాలు తీసుకోవాలన్నారు.

## గురజాడ స్ఫూర్తిని ముందుకు నడిపించాలి




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) :వెలుగుజాడ గా పేరొందిన మహాకవి గురజాడ వేంకట అప్పారావు చైతన్య స్ఫూర్తితో ముందుకు నడవాలని ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సూచించారు.గురజాడ 161 వ జయంతి పురస్కరించుకుని నగరంలో 2 కే రన్ కార్యక్రమం నిర్వహించారు.నగరంలో ఉన్న పలువురు ప్రముఖులు, సాహిత్య సాంస్కృతిక సంఘాలు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పలు విద్యా సంస్థల నుండి దాదాపుగా వేయి మంది విద్యార్థులు బాలలు పాల్గొన్నారు.స్థానిక ఇందిరా గాంధీ క్రీడా ప్రాంగణం వద్ద నుండి గిరిపురం, కస్తూరిబాయిపేట, మొగల్ రాజపురం నుండి తిరిగి క్రీడా ప్రాంగణం వద్దకు చేరుకుంది.విద్యార్థులు ప్రదర్శనలోసంఘసంస్కర్తల చిత్రపటాలు వారి నినాదాలతో కూడిన ప్ల కార్డులను పట్టుకున్నారు.తొలుత జరిగిన ప్రారంభ సభలో ఢిల్లీరావు మాట్లాడుతూ గురజాడ గారి కన్యాశుల్కం, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ వంటి సాహిత్యం ఎంతో గొప్పవి అని నేటి ఆధునిక సమాజంలో కూడా గిరీశం వంటి పాత్రలు మనకు కనిపిస్తాయని, 15,16 ఏళ్ల వయసులో వివాహాలు కొన్ని చోట్ల జరుగుతున్నప్పటికీ బాల్య వివాహ వ్యవస్థ పోయిందని సమాజంలో కొంత మేర మార్పు వచ్చిందని అన్నారు, గురజాడ నడయాడిన విజయనగరం ప్రాంతంలో బాధ్యతలు నిర్వహించడం గర్వకారణంగా భావిస్తున్నాను అని వివరించారు.ప్రముఖ విద్యావేత్త ఎమ్ సి దాస్ మాట్లాడుతూ దేశభక్తి గీతాలను ఆలపించడం కాదు ఆచరించాలి అని సూచించారు.కార్యక్రమానికి జాషువా సాంస్కృతిక సంస్థ, జీ అర్ కే ఫౌండేషన్ , సంయుక్తంగా నిర్వహించారు.కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరుచూరి అజయ్ కుమార్ , అరసం అరుణకుమార్ ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్ సాయి కుమార్ అయ్యప్ప, మాజీ మేయర్ జంధ్యాల శంకర్, ఇతర సంస్థల నుండి పి మధు, గోళ్ళ నారాయణ, గుండు నారాయణ, పిన్నమనేని మురళీకృష్ణ, కాట్రగడ్డ స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

## భవాని ఘాట్ కృష్ణానది పరివాహ ప్రాంతంలో శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ ఆంజనేయ రెడ్డి




ఎన్టీఆర్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి)విజయవాడ పశ్చిమ విజయవాడ భవానిపురం 40వ డివిజన్ భవాని ఘాట్ కృష్ణానది పరివాహ ప్రాంతంలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాన్ని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 40వ డివిజన్ కార్పొరేటర్ యారడ్ల ఆంజనేయ రెడ్డి మన నగరాన్ని మన పరిసర ప్రాంతాలని శుభ్రంగా ఉంచి మన రాష్ట్రానికి మన నగరానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు మన మందరం కలిసి మన పరిసరాలని పరిశుభ్రంగా ఉంచి మన నగరానికి మంచి ర్యాంకు తీసుకురావాలని సూచించినారు అనంతరం పరిసర ప్రాంతాలను శుభ్రం చేసినారు,ఈ కార్యక్రమంలో విఎంసి అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## తక్షణమే అమలు చేయండి..:మహిళా బిల్లుపై సోనియా



న్యూఢిల్లీ: (ప్రజాపాలన ప్రతినిధి)లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పిస్తూ మోదీ సర్కారు పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు కాంగ్రెస్ పూర్తిగా మద్దతిస్తుందని ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ప్రకటించారు..అయితే జన గణన, డీ లిమిటేషన్ వంటివాటితో నిమిత్తం లేకుండా బిల్లును తక్షణం అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. అలాగే మూడో వంతు రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీ మహిళలకు కూడా వర్తింపజేయాలన్నారు. బుధవారం లోక్‌సభలో మహిళా బిల్లుపై చర్చను విపక్షాల తరఫున ఆమె ప్రారంభించారు. రిజర్వేషన్ల అమలులో ఏ మాత్రం ఆలస్యం చేసినా అది భారత మహిళల పట్ల దారుణ అన్యాయమే అవుతుందని అన్నారు. 'కుల గణన జరిపి తీరాల్సిందే. ఇది కాంగ్రెస్ పార్టీ ప్రధాన డిమాండ్. ఇందుకోసం తక్షణం కేంద్రం చర్యలు చేపట్టాలి' అని పునరుద్ఘాటించారు. రాజకీయాలతో పాటు వ్యక్తిగతాన్నీ, భావోద్వేగాలను కూడా రంగరిస్తూ సాగిన ప్రసంగంలో సోనియా ఏమన్నారంటే..'దేశాభివృద్ధిలో మహిళల పాత్రను సముచితంగా గుర్తుంచుకునేందుకు, కృతజ్ఞతలు తెలిపేందుకు ఇది సరైన సమయం. అందుకే, నారీ శక్తి విధాన్ అధినియమ్‌కు కాంగ్రెస్ పార్టీ పరిపూర్ణంగా మద్దతిస్తుంది. దాన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలి. ఆ దారిలో ఉన్న అడ్డంకులను తలగించాలి'.

## జగనన్న ప్రభుత్వంలో నగరాల కులాలని రాష్ట్ర వ్యాప్తంగా బీసీలుగా గుర్తించాలి స్పీకర్ నీ కోరిన ఎమ్మెల్యే.వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి) వెలంపల్లి శ్రీనివాసరావు. తన నియోజవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్నటువంటి నగరాల కులానికి చెందినటువంటి వాళ్ల కులానికి న్యాయం చేకూర్చాలని సంకల్పంతో గతంలో ఇదే నగరాల కులానికి కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసినటువంటి మంచి కార్యచరణ నగరాల కులాన్ని బీసీల్లోకి చేర్చి నగరాలకు జిల్లాకు వచ్చే విధంగా జీవో పాస్ చేశారు. ఇప్పుడు నగరాల కులాన్ని అన్ని విధాల ఆదుకునే విధంగా సహకరించారని మరల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రజా నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో...నగరాల కులస్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో బిసి కేటగిరిలోకి చేర్చే ప్రక్రియను త్వరతగతిన పూర్తి చేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో స్పీకర్ ని కోరిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు.

## చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా బయటికిరావాలని,మృత్యుంజయ యాగం



ఎన్టీఆర్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి)విజయవాడ సెంట్రల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు క్షేమం కోరి, ఆయనపై పడ్డ నీలాపనిందలు తొలగిపోవాలని విజయవాడ గురునానక్ నగర్ అన్న క్యాంటీన్ ప్రాంగణం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) జానకి లక్ష్మి గార్ల దంపతులచే రుద్ర మహా మృత్యుంజయ యాగం నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోండా ఉమామహేశ్వరరావు , కొల్లురవీంద్ర ,దేవినేనిఉమామహేశ్వర , బుద్ధా వెంకన్న , నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , రాజేంద్రప్రసాద్, వెనిగండ్ల రాము, కోనేరు శ్రీధర్, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, , జంపాల సీతారామయ్య, లుక్క సాయిరాం గౌడ , రెపాకుల శ్రీనివాస్ , పుల్లగూర చరణ్ సాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



**పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద మద్యం సీసాలను పగలగొట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి..ప్రభుత్వ దుకాణాల్లో మద్యం తాగి అస్వస్థతకు గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించిన పురందరేశ్వరి..**

## ఫ్రీ డెంటల్ క్యాంప్ నిర్వహించిన యన్ ఆర్ ఐ హాస్పిటల్




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 21:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం స్థానిక మున్సిపల్ హై స్కూల్ 18 వ వార్డు నందు ఈరోజు ANIDS కాలేజ్ సంగివలస తరపున అందలి హౌస్ సర్జన్స్ చాందిని, హంసిత,దివ్య బాల ,జమీల బేగం లు పాఠశాలలోని సుమారు 160 మంది విద్యార్థులకు ఫ్రీ డెంటల్ క్యాంపు నిర్వహించారు. డెంటల్ సమస్యలున్న విద్యార్థులకు ఫ్రీగా హాస్పిటల్ కి తీసుకెళ్లి వాళ్ళ సమస్యలు క్లియర్ చేస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మొత్తం నిర్వహించబడినది. ప్రధానోపాధ్యాయులు గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ తమ దంత సమస్యలను క్లియర్ చేసుకోవాల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రావు సుజాత కుమారి అల్లాడ శ్రీనివాసరావు రామకృష్ణ కే టీవీ లక్ష్మి అశోక్ వైవి రవికుమార్ మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెకానికల్ కోర్సులతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు : డాక్టర్ ఎన్ చంద్రశేఖర్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 21: మెకానికల్ కోర్సులతోనే డిప్లమా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సహకారం అవుతుందని పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ అన్నారు. ఆనందపురం మండలం గిడిజాల లోని సాయి గణపతి పాలిటెక్నిక్ లో మెకానికల్ విభాగం వారు రెండు రోజులపాటు నిర్వహించిన కన్వెన్షనల్ మెషినింగ్ ప్రాసెస్ అనే వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్తు మెకానికల్ రంగం మీద ఆధారపడి ఉంటుందన్నారు.మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని తెలిపారు. సాంకేతిక రంగంలోని పలు మార్పులను,సూచనలను విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్ వేణుగోపాల్ గారు, డిప్లమో ప్రిన్సిపాల్ ఎల్ మహేశ్వరరావు,ఇంజనీరింగ్ డాక్టర్ ప్రిన్సిపాల్ ప్రదీప్ వర్మ ,వర్మ ఎకడమిక్ ఇంచార్జ్ కెవిఎస్ అమరేంద్ర కుమార్ మెకానికల్ హెచ్ ఓ డి రాజేంద్రప్రసాద్ మరియు ఇతర విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు


దక్షిణ మధ్య రైల్వే
@SCRailwayIndiaను అనుసరించండి
ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చు.

టెండరు ప్రకటన నం. B/E.29-TRD TNDR-18-23-24, తేది: 19.09.2023 PUB/1060

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారు ఐఆర్ఇపిఎస్ ద్వారా టెండర్లు కోరుతున్నారు.

పని పేరు: 1. విజయవాడ డివిజన్- జిడిఆర్-బిజెడ్‌పి సెక్షన్: ఓపెన్ కట్ విధానంలో కెవిజెడ్-ఎస్‌విపిఎం స్టేషన్ల మధ్యన కిమీ 215/24-28 వద్ద ఎల్‌సి నం.150 స్థానంలో నూతన రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. 2. విజయవాడ డివిజన్: జిడిఆర్-బిజెడ్‌పి సెక్షన్: ఓపెన్ కట్ విధానంలో కెవిజెడ్- ఎస్‌విపిఎం స్టేషన్ల మధ్యన కిమీ 218/4-6 వద్ద ఎల్‌సి నం. 152 స్థానంలో నూతన రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం.3. విజయవాడ డివిజన్: జిడిఆర్-బిజెడ్‌పి సెక్షన్: ఓపెన్ కట్ విధానంలో కెవిజెడ్-ఎస్‌విపిఎం స్టేషన్ల మధ్యన కిమీ 219/18-20 వద్ద ఎల్‌సి నం. 153 స్థానంలో నూతన రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. 4. విజయవాడ డివిజన్: జిడిఆర్-బిజెడ్‌పి సెక్షన్: ఓపెన్ కట్ విధానంలో కెవిజెడ్-ఎస్‌విపిఎం స్టేషన్ల మధ్యన కిమీ 219/32 వద్ద ఎల్‌సి నం. 154 స్థానంలో నూతన రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. 5. విజయవాడ డివిజన్- జిడిఆర్-బిజెడ్‌పి సెక్షన్: ఎడిఇఎన్-ఓజిఎల్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పనులు/ఓజిఎల్ సెక్షన్‌లో నీటి ధార స్థాయి పెంపుదలకు ఓపెన్ కట్ విధానం ద్వారా ఆర్‌సిసి బాక్సులతో బ్రిడ్జి నం. 550 డిఎస్, 551 డిఎస్& 552 డిఎస్ రిప్లేస్‌మెంట్. 6. విజయవాడ డివిజన్- జిడిఆర్-బిజెడ్‌పి సెక్షన్: ఎడిఇఎన్/ఓజిఎల్ సబ్-డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పనులు/ఓజిఎల్ సెక్షన్‌లో నీటి ధార స్థాయి పెంపుదలకు ఓపెన్ కట్ విధానంలో ఆర్‌సిసి బాక్సులతో బ్రిడ్జి నం.553 డిఎస్, 554 డిఎస్, 555 డిఎస్ రిప్లేస్‌మెంట్. 7. విజయవాడ డివిజన్: జిడిఆర్-బిజెడ్‌పి సెక్షన్: ఎడిఇఎన్/ఓజిఎల్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పనులు/ఓజిఎల్ సెక్షన్‌లో నీటి ధార స్థాయి పెంపుదలకు ఓపెన్ కట్ విధానంలో ఆర్‌సిసి బాక్సులతో బ్రిడ్జి నం. 563డిఎస్, 565 డిఎస్ & 566 డిఎస్ రిప్లేస్‌మెంట్. 8.విజయవాడ డివిజన్‌లో ఎకెవిడి-యుఎన్‌డిఐ స్టేషన్ల మధ్యన కిమీ 104/4-5 వద్ద కాపలా కలిగిన ఎల్‌సి గేట్ నం.113 మిడ్ సెక్షన్ ఇంటర్‌లాకింగ్ కొరకు ఎటి సరఫరా ఏర్పాట్లు. సుమారు విలువ: రూ.66,92,219/-, బిడ్ సెక్యూరిటీ (ఇఎండి): రూ.1,33,900/-, పూర్తి చేయాల్సిన కాలం: 12 నెలలు. ముగింపు తేది మరియు సమయం: 18.10.2023న 15.00 గం.కు.

క్ర.సం.1 టెండరు ఫారం ధర : రూ.లేదు
ముగింపు తేది: క్ర.సం.1: 18.10.2023న 15.00 గం.లకు
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/TrD/BZA
A1472

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.


## ఖలిస్తానీ ఉగ్రవాది హత్యపై కెనడా ఎలాంటి ఆధారాలూ సమర్పించలేదు : భారత్

న్యూఢిల్లీ : భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్న క్రమంలో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యోదంతంలో ఎలాంటి ఆధారాలను కెనడా సమర్పించలేదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం పేర్కొంది. నిజ్జర్‌ను కెనడా భూభాగంలో భారత్ హత్య చేసిందని కెనడా ప్రధాని ట్రూడో వ్యాఖ్యల అనంతరం ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.తమకు ఎలాంటి నిర్దిష్ట సమాచారం అందించినా పరిశీలించేందుకు సిద్ధమని చెప్పామని, ఇప్పటివరకూ కెనడా నుంచి నిర్దిష్ట సమాచారం, ఆధారాలు అందలేదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందం బాగ్చి పేర్కొన్నారు. కెనడా భూభాగం నుంచి వ్యక్తుల నేర కార్యకలాపాలకు సంబంధించి తమవైపు నుంచి నిర్దిష్ట సమాచారాన్ని కెనడాతో పంచుకున్నామని చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా కెనడా ఇప్పటివరకూ చర్యలు చేపట్టలేదని తెలిపారు. రాజకీయ కోణంలోనే కెనడా ఈ ఆరోపణలు చేసిందని బాగ్చి వ్యాఖ్యానించారు. హర్దీప్ నిజ్జర్ హత్య విషయంలో భారత్ ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రధాని ఆరోపణల అనంతరం భారత్-కెనడాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇరు దేశాలు దౌత్యవేత్తలను పరస్పరం బహిష్కరించగా, కెనడాలో వీసా సర్వీసులను భారత్ నిలిపివేసింది.

# ఇంటింటికి బీఎస్పీ కార్యక్రమం




కర్నూల్ ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు అసెంబ్లీ అధ్యక్షులు కె.మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా :- కర్నూలు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ్ కుమార్ పాల్గొన్నారు

నగరంలోని లాల్ బహదూర్ శాస్త్రి నగర్, సాయిబాబా సంజీవయ్య నగర్ లో ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటిని దర్శించి ప్రజలతో వారి కష్టసుఖాలు తెలుసుకోవడం జరిగింది. స్థలాల విషయమై, డ్రైనేజీల సమస్యల గురించి స్థానిక మహిళలు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు, స్థానిక మహిళ వాళ్ళ ఇంటి ముందు ఉన్నటువంటి వీధిలైతు గత మూడు నెలలుగా వెలగడం లేదు అని అధికారులకు కంప్లైంట్ చేసినా కూడా ఎవరు స్పందించడం లేదు చిన్నపిల్లలు ఆడుకుంటుంటారు సార్ ఈ చీకట్లో ఏమన్నా పురుగు పుట్ట కరిస్తే ఎవరు సార్ జవాబుదారీ అని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఆ మహిళ ఎంతో బాధతో విన్నవించారు. ప్రజలు ఇప్పుడున్న అధికార ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారు. ప్రజలకు బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క పేద వాళ్లకి ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది, ఇంకా గుడిసెల్లోనే జీవనాన్ని సాగిస్తున్నారు ఈ అన్ని విషయాలు ప్రజలను అడిగి తెలుసుకున్న బీఎస్పీ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికాంత్, ట్రెజరర్ సాల్మన్, సీనియర్ నాయకులు చంద్రమౌళి, జయరాం, కేశన్న, దేవన్న, సవరన్న, కృష్ణ, రాజ్,మహేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం




కోడుమూరు ప్రజాపాలన ప్రతినిధి : కోడుమూరు నియోజకవర్గ స్థాయిలోని బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు జైరాజ్ గారి అద్వర్యం లో ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆర్ జె మల్లికల్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ఏపీ లో కర్నూల్ జిల్లాకు బి యస్ పి లో ప్రత్యేక స్థానం ఉంది బహుజన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడములో కర్నూలు ముందంజలో ఉంది అని మల్లికల్ తెలియజేశారు రాబోయే ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి గెలుపు దిశగా అడుగులు వేస్తోంది అన్నారు అలాగే అక్టోబర్ నెల 12 వతేదీ న కోడుమూరు లో జరగబోయే బహుజన రాజ్యాధికారా సభ ను జయప్రదం చేయవలసిందిగా కార్యకర్తలను సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీ నారాయణ ,కర్నూల్ ఇంచార్జి అరుణ్ కుమార్ ,బొగ్గుల వనుమన్న ,జిల్లా అధ్యక్షులు జై రాజ్ ,సామేలు ఎమ్మిగనూరు ఇంచార్జి ఆంద్రి బంగారప్ప లు ఆయా నియోజకవర్గ అద్యక్షులు అరేకంటి నాగరాజు,మధు ,మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈనెల 23న స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 21.( ప్రజా పాలన ప్రతినిధి.)డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్ మేళను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు మాట్లాడుతూ లోతేటి శివ శంకర్ , జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారి అధేశాలమేరకు నరసరావుపేట శాసనసభసభ్యులు డా.. గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి అధ్వర్యంలో ఈ నెల 23-09-2023 వ తేదిన, నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ, కోటప్పకొండ రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా నందు మెగా జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ డ్రైవ్ ను నరసరావుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 18 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు ఏజిటిఆర్ఎస్ ఇడార్ట్ కంపెనీ, మహేంద్ర అండ్ మహేంద్ర , వరుణ్ మోటర్స్, శ్రీ దత్తా గ్రూప్ హాస్పిటల్స్, ముథూట్ ఫైనాన్స్ మరియు తోషిబా వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 10000 - 35,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు..ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-40 సం౹ఎల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు. చిరునామా:

తేదీ :- 23-09-2023
సమయం :- ఉదయం 9:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.
స్థలం :- నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ, కోటప్పకొండ రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

సంప్రదించవలసిన నంబర్లు: ఏ. రమ్యా : 8328544388 , ఎం. వీరాంజనేయులు : 9160200652, వై. శ్రీనివాసరెడ్డి : 9908482907 ఔత్సాహిక యువతి యువకులు ముందుగా www.apssdc.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

## గురజాడ అప్పారావు గొప్ప సంఘసంస్కర్త: కరాలపాటి జాని



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ :దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా ఒట్టి మాటలు కట్టిపెట్టవోయ్ గట్టి మేలు తలపెట్టవోయ్ అని దేశం మీద ఉన్న ప్రేమను వ్యక్తపరిచిన కవి ,రచయిత, గేయ రచయిత భావితరాలకు స్ఫూర్తి దాత గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి నగర పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురజాడ అప్పారావు అనేక రచనలు, అనేక కవితలు అనేక గీతాలు అనేక కథలు వ్రాసి ప్రజలను చైతన్యపరిచి సమాజానికి గొప్ప దేశభక్తిని అందించిన గొప్ప వ్యక్తి అని,సమాజంలో స్త్రీ పురుషులు సమానమని ఇద్దరు కలిసి ఒక స్వర్గాన్ని నిర్మించుకోవాలని, తొలిసారి ప్రేమ భావనను సాహిత్యంలోకి తీసుకొచ్చి అనేక కథలను అనేక రచనలను ప్రజలకు అందించిన గొప్ప వ్యక్తి గురజాడ అన్నారు. ఆయన సామాజిక స్థితిగతుల మీద సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాల మీద అమానుసులు మీద విమర్శ ఇసుర్లు వ్యంగాస్త్రాలుగా ప్రయోగిస్తూ మన కంటికి ఆన నంత సుదూర మానవ సుందర స్వప్నాన్ని మన కళ్ళకు చూపిస్తూ మనం నిర్మించుకోగలిగే స్వర్గాన్ని గొప్ప విశ్వాసంతో తన రచనల ద్వారా ప్రజలకు బోధించిన గొప్ప వ్యక్తి గురజాడ అని ,అది కన్యాశుల్కం నాటకం కావచ్చు ,దిద్దుబాటు కథ కావచ్చు, సంస్కర్త హృదయం కథ కావచ్చు దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా ఒట్టి మాటలు కట్టు పెట్టవోయ్ గట్టి మేలు తలపెట్టవోయ్ అని దేశం మీద ఉన్న ప్రేమను వ్యక్తపరిచిన గేయం కావచ్చు, రాజులు నవాబులు ఆంగ్లేయులు పాలిస్తున్న సమయంలో ఒకవేళ మనకు స్వాతంత్రం సిద్ధిస్తే ఒక దేశంగా మన దేశం రూపొందితే మన దేశం ఎలా ఉండాలి, మన దేశ ప్రజలు ఎలా ఉండాలి, పరిపాలించే పాలకులు ఎలా ఉండాలి, మన దేశం ఏ రేతిన ముందుకు సాగాలి అన్న ప్రణాళికను గీతం రూపంలో అందించిన గొప్ప దూరదృష్టి ఉన్న వ్యక్తి దేశభక్తి గల గొప్ప వ్యక్తి మన గురజాడ అప్పారావు అన్నారు. అటువంటి వ్యక్తిని ఈరోజున మనందరం స్మరించుకుంటూ వారు చూపించిన బాటలో నడుస్తూ గొప్ప దేశభక్తి గల గురజాడ అప్పారావు ఘనమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు . వందేళ్లయిన ఒక ఠాగూర్ లాంటి వ్యక్తి జన్మిస్తాడేమోగాని ,1000 ఏళ్లయినా గొప్ప సంఘసంస్కర్త, గొప్ప రచయిత ,గొప్ప దేశభక్తి గల గురజాడ అప్పారావు లాంటి వ్యక్తి జన్మించటం కష్టమని మహానుభావు లు అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ సైదా మాదాసు ఆదినారాయణ, షేక్ సుభాని, వి రమేష్, గంగాధర్ ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్ని గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుంది

**నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**




పల్నాడు జిల్లా. నరసరావుపేట .సెప్టెంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి.) దేశంలో మహిళల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, వారి ఆకాంక్షను నెరవేరుస్తూ, లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీశక్తి వందన్ అధినియమ్' బిల్లును కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో రెండో రోజు, పార్లమెంట్ నూతన భవనంలో ఉభయసభలు కొలువుదీరిన తొలి రోజు మంగళవారం కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మహిళా రిజర్వేషన్లకు సంబంధించి "రాజ్యాంగ (128వ సవరణ) బిల్లు 2023" ను దిగువ సభలో ప్రవేశపెట్టారు.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ఇప్పటికే 57% స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించడంతో పాటు నామినేటెడ్ పదవులు 50% పైనే మహిళలకి ఇచ్చారు. అలానే సంక్షేమ పథకాల్లోనూ మహిళలకే ఎక్కువగా లబ్ధి చేకూరుస్తూ ఆర్థికంగా వారికి భరోసా కల్పిస్తున్నారని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## విజిలెన్సు కమిటీ వినియోగదారుల సంఘం మెంబెర్ గా షేక్ షాముల్ల



పల్నాడు జిల్లా, నరసరావుపేట సెప్టెంబర్ 21.(ప్రజా పాలన ప్రతినిధి) నరసరావుపేట మండలం విజిలెన్సు కమిటీ వినియోగదారుల సంఘం మెంబర్ గా షేక్ షాముల్ల నియమితులయ్యారు. ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ (ఏ.వి.సి. ఆర్.పి.ఓ) జాయింట్ సెక్రెటరీ గాను, ఆంధ్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య క్యాప్కో పల్నాడు జిల్లా మెంబర్ గాను, పనిచేయుచున్న షేక్ షాముల్ల పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం విజిలెన్సు కమిటీ వినియోగదారుల సంఘం మెంబెర్ గా నియమించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా రాష్ట్రంలోనూ, పల్నాడు జిల్లా లోనూ అవగాహనా కార్యక్రమాల ద్వారా వినియోగదారులు రక్షణ చట్టం 2019 నందు వినియోగదారులకు కల్పించిన హక్కులను తెలియజేయుచు వారిని చైతన్యపరచుచున్నామని, ఇప్పుడు మరొక బాధ్యతను అప్పగించిన పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం, మండల రెవెన్యూ ఆఫీసర్ కి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ కి, ఇతర జిల్లా మరియు మండల అధికారులు అందరికి ధన్యవాదాలు తెలుపుచూ తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి శ్రద్ధతో నిర్వహిస్తానని అలాగే మండలంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్, 2013 క్రింద అమలవుతున్న అన్ని పథకాలను పరిశీలించి అవి సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు వాటిలోని లోటుపాట్లను మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి నా వంతు కృషిచేస్తానని షేక్ షాముల్ల తెలియజేసినారు.

## పత్రికా సంపాదకులకు వ్యక్తిగత ఆరోగ్యం పై అవగాహన అవసరం: డా. వంశీధర్ పుట్రేవు

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 21:ప్రింట్ మీడియా పబ్లిషర్స్,




జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పబ్లిషర్స్ మరియు జర్నలిస్టులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం జరిగింది. అతిథిగా డాక్టర్. వంశీధర్ పుట్రేవు విచ్చేసారు. పత్రిక సంపాదనకు, జర్నలిస్టులకు వారి ఆరోగ్యం పై అవగాహన ఎంతైనా అవసరమని అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. ఇటు ప్రజలకు, ప్రభుత్వానికి వారిదిగా ఉన్న మీరు, సమాజంలో మీ వార్తల ద్వారా మంచి, చెడులను తెలియజేస్తున్న మీకు వ్యక్తిగత ఆరోగ్య పై శ్రెద్ద ఎంతైనా అవసరమని, అందుకు కావలసిన జాగ్రత్తలను సూచించారు. ముఖ్యంగా ప్రపంచంలో అత్యధికంగా నమోదవుతున్న క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించడానికి మారుమూలలో ప్రజలకు అవగాహన కల్పించడంలో మీ సహకారం అవసరమని వారు కోరారు. 40 సంవత్సరాల దాటిన పురుషలలో ప్రోస్టేట్ తనిఖీ అవసరమని. 40 సంవత్సరాల దాటిన స్త్రీలలో పాప్స్ స్మీర్ ,మెమోగ్రఫీ, రక్త మొదలగు క్యాన్సర్ కారక పరీక్షలు చేయించుకుంటే, వ్యాధిని ఎక్కువగా సంభవించకుండా నిరోధించవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 8. సంబీ నుండి 14 సం: వయస్సు ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించుకుంటే 99% క్యాన్సర్ అరికట్టవచ్చని తెలిపారు. ఆరిలోవ హెల్త్ సిటీ. బ్రిందా ఆసుపత్రి ఆడిటోరియంలో జరిగిన సదస్సుకు, ప్రింట్ మీడియా, పబ్లిషర్స్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు. భగవాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సభ్యులు ,తేజ, జె.జోషి, వి. ఉదయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ యాక్షన్ లో "గుంటూరు కారం"..




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ హీరోయిన్స్ శ్రీ లీల అలాగే మీనాక్షి చౌదరి లు హీరోయిన్స్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న పక్కా మాస్ ఎంటర్టైన్మెంట్ డ్రామా "గుంటూరు కారం" కోసం అందరికీ తెలిసిందే. వీరి కాంబోలో హ్యాట్రిక్ సినిమా ఇది కావడంతో అంచనాలు ఆల్రెడీ పీక్స్ లో ఉండగా సినిమా నుంచి వచ్చిన అన్ని అప్డేట్స్ కూడా మంచి అంచనాలు పెంచాయి. ఇక ఇదిలా ఉండగా ఈ భారీ సినిమా అయితే ఇప్పుడు ఓ క్రేజీ యాక్షన్ షూట్ లో బిజీగా వుంది. ఫుల్ గన్స్ అండ్ కత్తులతో ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు డిజైన్ చేసిన ఈ సీన్ పలు రోజులు నుంచి షూటింగ్ జరుపుకుంటుంది. మరి ఈ టోటల్ సీక్వెన్స్ ఔట్ పుట్ అదిరే లెవెల్లో వచ్చిందని టాక్. మరి బిగ్ స్క్రీన్స్ లో త్రివిక్రమ్ మార్క్ టేకింగ్ లో మహేష్ ప్రెజెన్స్ ఏ లెవెల్లో పండుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే హారిక హాసిని ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# రవితేజ-గోపిచంద్ సినిమాలో శ్రీలీల కాదట..





మాస్ మహారాజ రవితేజ – నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కలిసి నటించనున్నారా వీరిద్దరి కలయికలో ఓ మూవీ తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయా అంటే... అవుననే సమాచారం చిత్రసీమలో చక్కర్లు కొడుతోంది. ఈ కాంబోలో సినిమా దాదాపుగా ఖాయమేనని అంటున్నారు. వివరాల్లోకి వెళితే.. రవితేజ – దర్శకుడు గోపీచంద్ మలినేనిది బ్లాక్ బస్టర్ హిట్ కాంబినేషన్ అన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరి కాంబోలో హ్యాట్రిక్ హిట్స్ వచ్చాయి. 'డాన్ శీను'తో మొదలైన వీరి ప్రయాణం ఆ తర్వాత 'బలుపు', 'క్రాక్' చిత్రాలు వచ్చి బాక్సాఫీస్ ముందు మంచి విజయం సాధించాయి. దీంతో ఇప్పుడు ఈ కాంబో నాలుగో సినిమా చేసేందుకు సిద్ధం అయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ నాలుగోసారి రిపీట్ కానున్న కాంబో సినిమాను నిర్మిస్తోంది. 'వీర సింహా రెడ్డి' వంటి భారీ విజయం తర్వాత ఆ బ్యానర్లో గోపీచంద్ మలినేని చేస్తున్న సినిమా ఇది. నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి కలిసి ఈ సినిమాను గ్రాండ్గా ప్రొడ్యూస్ చేస్తున్నారు. అయితే ఈ చిత్రంలో హీరోయిన్గా శ్రీలీల అన్నారు. కానీ ఇప్పుడు రష్మిక మందన్నా నటించనుందని కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. రీసెంట్గా మేకర్స్ రష్మికను సంప్రదించగా.. ఆమె కథకు ఓకే చెప్పారని తెలిసింది. ఇప్పటివరకు రవితేజ – రష్మిక కలిసి సినిమా చేయలేదు. కాబట్టి వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే.. కొత్తగా ఉంటుందని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారట. ఎలాగో రష్మికకు నార్త్ ఇండియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంది. ఇప్పటికే ఆమె గుడ్ బై, మిషన్ మజ్ను, యానిమల్లో నటించారు. యానిమల్ త్వరలోనే రిలీజ్ కానుంది.

ప్రస్తుతం పుష్ప 2, ధనుష్ 51వ సినిమాలో కూడా నటిస్తోంది. ఇకపోతే మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలోనే ఆమె 'పుష్ప' చేసింది. 'పుష్ప 2' చేస్తోంది. రష్మిక పాన్ ఇండియా క్రేజ్ కూడా తమ సినిమాకు కలిసొస్తుందని మైత్రీ మూవీ మేకర్స్ ఆమెను ఓకే చేశారట. కాగా, రవితేజ, గోపీచంద్ మలినేని సినిమాకు తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే రవితేజ–తమన్ కాంబోలో వచ్చిన 'బలుపు', 'క్రాక్' మ్యూజికల్గా మంచి హిట్ అయ్యాయి. అలాగే గోపిచంద్–తమన్ కాంబోలో వచ్చిన 'బాడీగార్డ్', 'బలుపు', 'పండగ చేస్కో', 'విన్నర్', 'క్రాక్', 'వీరసింహారెడ్డి' కూడా మ్యూజికల్గా బానే ఉన్నాయి.


# కృతి శెట్టిపై స్వీట్ సర్ప్రైజ్ ప్లాన్ చేసిన "శర్వా35" మేకర్స్.!

టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోస్ లో ఒకడైన టాలెంటెడ్ నటుడు శర్వానంద్ హీరోగా తన కెరీర్ లో 35వ సినిమా ఇప్పుడు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని అయితే దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కిస్తుండగా ఈ చిత్రంలో హీరోయిన్ గా టాలీవుడ్ సెన్సేషన్ హీరోయిన్ కృతి శెట్టి అయితే నటిస్తుంది. మరి ఈరోజు అయితే ఈ టాలెంటెడ్ హీరోయిన్ పుట్టినరోజు కావడంతో మేకర్స్ ఆమెకి బర్త్ డే విషెస్ తెలిపి ఓ బ్యూటిఫుల్ సర్ప్రైజ్ ని అయితే ప్లాన్ చేశామని చెప్తున్నారు. ఈ 11 గంటల 7 నిమిషాలకి అయితే దీనిని రిలీజ్ చేస్తున్నట్టుగా ఓ బ్యూటిఫుల్ పోస్టర్ తో అయితే రివీల్ చేశారు. చాలా ప్లెజెంట్ గా ఈ పోస్టర్ డిజైన్ చేయగా అందులో కృతి బ్యూటిఫుల్ గా కనిపిస్తుంది. ఇక ఈ చిత్రానికి టాలీవుడ్ లో సత్తా చాటిన సంగీత దర్శకుడు హీషం అబ్దుల్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు అయితే నిర్మాణం వహిస్తున్నారు. మరి ఈ వచ్చే ట్రీట్ ఏంటో చూడాలి.





# ఫుట్బాల్ ఆటగాడు డేవిడ్ బెక్ హాంపై డాక్యుసిరీస్

కొందరు చదువులో రాణిస్తే, మరికొందరు ఆటల్లో రాణిస్తారు. ఈ రెండో కోవకే చెందినవాడు అతడు. డేవిడ్ బెక్ హామ్ ప్రపంచంలోని అత్యంత పాపులర్ ఫుట్బాల్ ఆటగాళ్ళలో ఒకరిగా చరిత్రకెక్కాడు. అతని కెరీర్ మొత్తంలో మాంచెస్టర్ యునైటెడ్ కోసం ప్రధానంగా ఆడాడు. బెక్ హాం పాప్ సంస్కృతిలో ప్రకటనల ద్వారా అనేక ప్రదర్శనలలో తెరపై కూడా ప్రధాన పాత్ర పోషించాడు. బెక్హామ్ కొంతకాలంగా రిటైర్ అయి విశ్రాంత దశలో ఉన్నాడు. ఇంతలోనే ఇప్పుడు అతనిపై నెట్ఫ్లిక్స్ డాక్యుమెంటరీ త్వరలో విడుదల కానుంది. మేటి ఆటగాడి జీవితంపై 4–భాగాల డాక్యుమెంట్–సిరీస్ అక్టోబర్ 4న ప్రసారం కానుంది. తాజాగా డాక్యుమెంటరీ సిరీస్ ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్లో బెక్హామ్ చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు "నేను ఎప్పుడూ స్కూల్లో బాగా రాణించలేదు'' అని డైలాగ్ చెబుతున్నారు. చిన్నప్పుడు తాను చేయాలనుకున్నదంతా ఫుట్బాల్ ఆడడమేనని చెప్పాడు. డాక్యుమెంటరీలో అతని భార్య విక్టోరియా బెక్హామ్ను కూడా కనిపించారు. తాము ఒక సంబంధంలోకి వచ్చాక దానిని రహస్యంగా ఉంచగలిగామని వెల్లడించింది. మేం కార్ పార్కింగ్ ప్లేస్ లో కలుసుకుంటాము. అది వినిపించేంత సీడీ కాదు... అని చెబుతుండగా.. బెక్ హాం దానిని క్లాసి అని వ్యాఖ్యానించాడు. అలెక్స్ ఫెర్గూసన్ బెక్హామ్తో తన సంఘర్షణ గురించి ఈ డాక్యు సిరీస్ లో చర్చించాడు. బెక్ హాం గతంలో మాంచెస్టర్ యునైటెడ్ మేనేజర్ అలెక్స్ ఫెర్గూసన్తో విభేదించాడు. కీర్తిప్రతిష్ఠలు పాపులారిటీ గురించి చర్చించే క్రమంలో బెక్ హామ్ మాట్లాడుతూ.. విజయం తన తలకెక్కలేదని చెప్పాడు. అయితే ఫెర్గూసన్ కి అది బాగా ఎక్కిందని కూడా అభిప్రాయపడ్డాడు. అంతేకాకుండా రియల్ మాడ్రిడ్లో తన నాలుగు సంవత్సరాల పదవీ కాలం, అది తనకు సమస్యగా మారిందని చెప్పాడు. నేను తినలేదు.. నిద్రపోలేదు... ఇది నాపై భారం వేసింది.. అని బెక్హామ్ చెప్పాడు. డాక్యుమెంటరీకి అకాడమీ అవార్డు గ్రహీత ఫిషర్ స్టీవెన్స్ దర్శకత్వం వహించారు. డేవిడ్ గార్డర్ – గ్యారీ నెవిల్లే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా కొనసాగుతున్నారు.




# ప్రముఖ సంస్థకి "స్కంద" నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రామ్ పోతినేని హీరోగా లేటెస్ట్ స్టార్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "స్కంద" కోసం అందరికీ తెలిసిందే. మరి రామ్ సహా బోయపాటి శ్రీను నుంచి పాన్ ఇండియా లెవెల్లో ఫస్ట్ రిలీజ్ కి వస్తున్నా ఈ చిత్రం డీసెంట్ బజ్ ని అయితే సెట్ చేసుకుంది.ఇక ఈ సినిమా హిందీలో పెర్ఫామెన్స్ ఎలా ఉంటుంది అనేది అందరిలో ఆసక్తి ఉండగా రామ్ హిందీ డబ్బింగ్ చిత్రాలతో అయితే హిందీ ఆడియెన్స్ లో మంచి రీచ్ ఉంది. దానిని ఇప్పుడు స్కంద తో టెస్ట్ చేస్తుండగా ఈ సినిమా హిందీ డిస్ట్రిబ్యూషన్ ని అయితే ప్రముఖ సంస్థ జీ స్టూడియోస్ వారు సొంతం చేసుకున్నారు.మరి అక్కడ గ్రాండ్ గా సినిమాని రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి జీ స్టూడియోస్ వారు ఆల్రెడీ "గదర్ 2" తో ఆల్ టైం రికార్డు హిట్ ని బాలీవుడ్ లో అందుకున్న సంగతి తెలిసిందే. దాని తర్వాత వారి నుంచి స్కంద ఇప్పుడు వెళ్లబోతుంది. మరి దీనికి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.

# త్రివిక్రమ్ - బన్నీ.. స్టార్ట్ అయ్యేది అప్పుడే..

సినిమా ఇండస్ట్రీలో హీరో డైరెక్టర్ కాంబినేషన్స్ కు ఏ స్థాయిలో క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక టాలీవుడ్ ఇండస్ట్రీ లో అలాంటి కాంబినేషన్స్ లిస్టు చాలా పెద్దగానే ఉంది. ఇక అల్లు అర్జున్ తనతో కనెక్ట్ అయిన ఏ దర్శకుడితో అయినా సరే మరోసారి సినిమా చేసేందుకు ఎంతో ఆసక్తిని చూపిస్తూ ఉంటాడు. అవసరమైతే తన సలహాలతో దర్శకుడు టాలెంట్ను మరింత బయటకు తీసే ప్రయత్నం కూడా చేస్తూ ఉంటాడు. సుకుమార్ ఫ్యాన్ ఇండియా రేంజ్ లో సక్సెస్ కొట్టాడు అంటే అందులో బన్నీ పాత్ర చాలా ఎక్కువగానే ఉంది. అయితే త్రివిక్రమ్ స్థాయిని కూడా మరో లెవల్ కు తీసుకువెళ్లాలని అల్లు అర్జున్ ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. వీరి కాంబినేషన్లో ఇప్పటికే జులాయి సన్నాఫ్ సత్యమూర్తి, అల.. వైకుంఠపురములో.. మూడు సినిమాలు వచ్చాయి. ఈ మూడు కూడా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. అయితే మరోసారి అల్లు అర్జున్ త్రివిక్రమ్ కాంబినేషన్లో సినిమా రాబోతుంది అని అధికారికంగా క్లారిటీ అయితే వచ్చేసింది. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుంది అనే విషయంలో మాత్రం కొంత కన్ఫ్యూజన్ అయితే క్రియేట్ అవుతుంది. ఎందుకంటే అల్లు అర్జున్ సందీప్ రెడ్డి తో కూడా ఓ సినిమాకు ముందే కమిట్ అయ్యాడు. ఇక లిస్టులో మరి కొంత మంది దర్శకులు ఉన్నప్పటికీ ముందుగా అయితే సందీప్ రెడ్డి వంగ త్రివిక్రమ్ ప్రాజెక్టులను బన్నీ సెట్స్ పైకి తీసుకువెళ్లనున్నాడు. అయితే అన్ని కుదిరితే త్రివిక్రమ్ ప్రాజెక్టును 2024 ఆగస్టు తర్వాత మొదలుపెట్టాలి అని ఆలోచనలో కూడా ఉన్నారట. ఆలోపు త్రివిక్రమ్ బౌండెడ్ స్క్రిప్టును సిద్ధం చేసుకోవాలని అనుకుంటున్నాడు ప్రస్తుతం గుంటూరు కారం సినిమాతో బిజీగా ఉన్నా త్రివిక్రమ్ ఈ ప్రాజెక్టును సంక్రాంతికి విడుదల చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఇక అల్లు అర్జున్ కోసం ఇదివరకే కథ కూడా సిద్ధమయ్యింది. ఇక పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా మళ్లీ బౌండెడ్ స్క్రిప్టివ్ సిద్ధం చేయాలి అని బన్నీ కూడా సలహాలు ఇచ్చాడు. ఇక దానికోసం మరో నాలుగు నెలల సమయం తీసుకునే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 2024లో పుష్ప 2 విడుదలైన వెంటనే ప్రాజెక్ట్ షూట్ మొదలుపెట్టాలని అనుకుంటున్నారు.




ఆహ్వానము

కొత్త రాజకీయ పార్టీ

పూలే అంబేద్కర్ ఆశయ సాధన కొరకు త్వరలో ఏర్పాటు

====

25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో కమిటీలు &

రాష్ట్ర కమిటీ సభ్యుల సమావేశం

23 -09- 2023,

ఉదయము 10 గంటలకు

మాస్టర్ కి టీవీ ఛానల్ ఆఫీస్

రాఘవయ్య పార్క్ ఎదురుగా

విజయవాడ

డా. శివ భాగ్యారావు బహుజన్

IRS - vrs

నేషనల్ చైర్మన్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.